



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

మంగళవారం 26 ఆగస్టు 2025

పేజీలు - 08





# జిల్లా అధ్యక్షుడిపై తొలగని..
# సస్పెన్స్!

**టీడీపీ జిల్లా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించేందుకు పలువురు సుముఖం**



కడప బ్యూరో - మేజర్‌న్యూస్

కడప పార్లమెంటు(జిల్లా) టీడీపీ అధ్యక్షుడి నియామకంపై సందిగ్ధత కొనసాగుతోంది. ప్రస్తుత అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి(వాసు) మరోసారి అవకాశం కోరుతుండగా, ఈసారి తమకూ ఛాన్స్ ఇవ్వాలని ఆ పార్టీ నాయకులు బి.హరిప్రసాద్, ఎస్.గోవర్ధన్‌రెడ్డిలు అధిష్టానాన్ని కోరుతున్నారు. ఆమేరకు సోమవారం కడపలో పర్యటించిన త్రిసభ్య కమిటీకి తమ ప్రతిపాదనలు అందజేశారు. ఇక పార్లమెంటు కమిటీలో స్థానానికి కూడా పలు నియోజక వర్గాల నేతల నుంచి పెద్ద ఎత్తున ప్రతిపాదనలు అందినట్లు తెలుస్తోంది. దీంతో కమిటీ సభ్యులైన బీదా రవిచంద్ర, బీవీ జయ నాగేశ్వరరెడ్డి, నాదెండ్ల బ్రహ్మ చౌదరి అధిష్టానానికి నివేదిక సమర్పించనున్నారు. కడపలో ప్రత్యేక జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కడప ఎమ్మెల్యే ఆర్.మాధవీరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డితో పాటు పార్టీ కీలక నేతలు హాజరయ్యారు.

2లో

- మరో ఛాన్స్ ఇవ్వాలంటున్న ప్రస్తుత అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి
- తమకు ఒక అవకాశం ఇవ్వాలంటున్న హరిప్రసాద్, గోవర్ధన్
- అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామన్న త్రిసభ్య కమిటీ
- జిల్లాలో పూర్వవైభవం సాధించాలి : జోనల్ ఇంఛార్జి బీద
- నామినేటెడ్ పదవుల్లో జిల్లాకు అన్యాయం..న్యాయం చేయండి : పుత్తా

## నామినేటెడ్ పదవుల్లో జిల్లాకు అన్యాయమే..



నామినేటెడ్ పదవుల నియామకాల్లో జిల్లాకు అన్యాయమే జరిగింది. పదవులు రాకపోవడంతో అసంతృప్తి, నిరాశలో పార్టీ మాకు ఏమి ఇచ్చింది అని ప్రశ్నలు తలెత్తు తున్నాయి. అధిష్టానానికి వివరంగా తెలియపరిచి పదవుల నియామకాల్లో న్యాయం చేయాలని కమిటీ సభ్యులకు ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్త నరసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## వినాయక చవితి శాంతియుతంగా జరుపుకోవాలి

7లో

## కూటమి పాలనలో మహిళలకు కరువైన రక్షణ

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



8లో

అర్జీదారులు సంతృప్తి చెందేలా

## పరిష్కారం

వార్త 4వ పేజీలో



మట్టి విగ్రహాలతో పర్యావరణాన్ని

# పరిరక్షించండి!

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**



2లో

యూరియా కొరత లేకుండా

# రైతులకు అందించాలి

ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు విక్రయించాలి

ఫెర్టిలైజర్స్ దుకాణాల్లో తనిఖీ



వేంపల్లె, మేజర్‌న్యూస్: యూరియా కొరత లేకుండా రైతులకు అందించాలని తహసీల్దార్ హరినాధ్ రెడ్డి, వ్యవసాయ అధికారి శివ శంకర్ రెడ్డి, సిఐ నరసింహులు ఆదేశించారు. సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోనీ పలు .మిగతా 4పేజీలో

ఫిర్యాదులు పునరావృతం కాకుండా

# పరిష్కారం చూపాలి



8లో

## త్రైత సిద్ధాంత ర్యాలీలు బహిరంగ కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వరాదు

### జై హిందుస్థాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వంగల గోవర్ధన్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** హిందూ ధర్మానికి వ్యతిరేకంగా త్రైత సిద్ధాంతం వారు చేస్తున్న దుష్ప్రచారాలను అడ్డుకోవాలని, హిందువుల మనోభావాలను గౌరవించి త్రైత సిద్ధాంత ర్యాలీలు, బహిరంగ కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వరాదని జై హిందుస్థాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వంగల గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. హిందూ ధర్మా నికి వ్యతిరేకంగా శ్రీకృష్ణ భగవానుని, భగవద్గీతను ముందు పెట్టుకొని శ్రీకృష్ణుడు దేవుడు కాదు హిందూ మతం ఇందు మతం అని చెబుతూ హిందూ ధర్మాన్ని హిందూ గ్రంథాలను వక్రీకరించే త్రైత సిద్ధాంత కార్యక్రమా లను కొంతమేర అడ్డుకున్నప్పటికీ గతంలో తాడపత్రిలో వినాయక స్వామి ఊరేగింపు పై దాడి జరిపి అనేకమంది హిందువులను గాయ పరిచి ఒక హిందువుల మరణానికి కారణమైన త్రైత సిద్ధాంతం వారి బహిరంగ కార్యక్రమాలకు హిందువుల మనోభావాలను గౌరవించి త్రైత సిద్ధాంత ర్యాలీలు, బహిరంగ కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వరాదని కోరారు.

## మట్టి విగ్రహాలతో పర్యావరణాన్ని పరిరక్షించండి!

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** గణేష్ ఉత్సవాల్లో మట్టి వినాయక ప్రతిమలను వినియోగించి.. పర్యావరణ పరిరక్షణలో భాగ స్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పర్యావరణ సహిత మట్టి విగ్రహాల వాడకాన్ని ప్రోత్సహిస్తూ, ప్రజల్లో అవగాహన పెంచేలా.. రాష్ట్ర పర్యావరణ నియంత్రణ మండలి వారు రూపొందించిన పోస్టర్ లను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు జిల్లా కలెక్టర్‌కు మట్టి వినాయకుడి ప్రతిమను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మట్టివిగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన పెంచేలా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ (పిఓపి) విగ్రహాలను వాడడం వల్ల చెరువులు, నదులు, ఇతర జల వనరులు కాలుష్యం అవుతున్నాయన్నారు. తద్వారా ఎన్నో రకాల జీవరాశులకు ప్రాణ హాని కలుగుతోందన్నారు. ఈ విఘత్తును నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ అవగాహనతో గణేష్ ఉత్సవాల్లో మట్టి విగ్రహాలను వినియోగించాలన్నారు. మట్టి విగ్రహాలను వాడటం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు.. భవిష్య తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యావరణ ఇంజనీర్ సుధా కురుబ, జెడ్పి సీఈవో ఓబులమ్మ, పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డా. శారద, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, తదితరుల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం

### ఎస్.వి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు అవగాహన

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి ఇ.బాలస్వామి రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని ఎస్.వి ఇంజనీరింగ్ కళాశాలలో 'శక్తి' యాప్ వినియోగం, పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ.. ప్రస్తుత చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎలాంటి క్లిష్ఠ పరిస్థితులు వచ్చినా భయపడకుండా ఎదుర్కొనేలా సిద్ధం కావాలని, తెలిపారు, మహిళల రక్షణకు ఏర్పాటు చేసిన చట్టాల గురించి వాటి ప్రాముఖ్యత గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఏదైనా ఆపద వచ్చినప్పుడు మహిళలు తమను తాము రక్షించుకునేందుకు ఉపయోగపడే టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి తెలియజేశారు. సోషల్ మీడియా పై అవగాహన కల్పించుకోవాలన్నారు ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు ఎక్కువయ్యాయని వాటి వల్ల విద్యార్థిని విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.వీరసుధర్శన రెడ్డి, అధ్యాపకులు ప్రొ. డా.వై.నాగేంద్ర, ప్రొ.ఎన్.షరీఫ్, ప్రొ.శిల్ప, మహిళా ఎస్.ఐ శాంతమ్మ, విద్యార్థులు, శక్తి టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# తొలగని సందిగ్ధత!




**కడప బ్యూరో - మేజర్‌న్యూస్:** కడప పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, పార్టీ పూర్తి స్థాయి కమిటీ ఎంపికకు అధిష్టానం త్రిసభ్య కమిటీని నియమించిన విషయం తెలిసిందే. కమిటీ సభ్యులైన జోనల్ ఇన్‌చార్జి బీదా రవిచంద్ర, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మ చౌదరి సోమవారం జిల్లాలో పర్యటించారు. ఈసందర్భంగా కడప నగరంలోని హరిత హొటల్‌లో టీడీపీ కడప పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. జిల్లాకు చెందిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర స్థాయి ముఖ్యనాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సమావేశంలో పార్లమెంట్ అధ్యక్షులకు, జిల్లా కమిటీకి, అనుబంధ కమిటీల్లో స్థానం ఆశిస్తున్న వారి నుంచి బృందం నేతలు ప్రతిపాదనలు స్వీకరించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ అందులో భాగంగా నేరుగా నేతలతో చర్చించి జిల్లా కమిటీని ఎంపిక చేయాలనే ఆలోచనతోనే త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారని చెప్పారు. దీంతో కడప పార్లమెంటు అధ్యక్షస్థానానికి ఆసక్తికలిగిన నేతలు తమకు ప్రతిపాదనలు సమర్పిస్తే అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. దీంతో ప్రస్తుత జిల్లా అధ్యక్షుడుగా కొనసాగుతున్న ఆపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరగా, ఆపార్టీ సీనియర్ నేతలు బి.హరిప్రసాద్, ఎస్.గోవర్ధన్‌రెడ్డిలు కూడా తమకూ ఒక ఛాన్స్ ఇవ్వాలని కోరుతూ అధిష్టానం ధూతలకు ప్రతిపాదనలు అందజేశారు. ప్రొద్దుటూరుకు చెందిన ఒక నేత కూడా తమకు అవకాశం ఇస్తే పని చేస్తానని త్రిసభ్య కమిటీ నేతలకు చెప్పినట్లు తెలుస్తోంది. అదేవిధంగా జిల్లా కమిటీలోని కీలకమైన పదవులతో పాటు అనుబంధ సంఘాలకు జిల్లాలోని అన్ని నియోజక వర్గాల నుంచి పెద్ద ఎత్తున ప్రతిపాదనలు అందినట్లు తెలుస్తోంది. వీటన్నింటిని స్వీకరించిన బీద నేతృత్వంలోని బృందం అధిష్టానానికి సమర్పించనుంది. అధిష్టానమే అధ్యక్షుడితో పాటు తుది కమిటీని ప్రకటించనుంది.

**అవకాశం ఇస్తే పని చేస్తా..**

తాను జిల్లా అధ్యక్ష పదవి కోసం ప్రయత్నించడం లేదని, అధినేత చంద్రబాబు ఆదేశించి పని చేయమంటే చేస్తాననే అభిప్రాయాన్ని జమ్మలమడుగు నియోజక వర్గ ఇంఛార్జి సి.భూపేష్ సుబ్బరామిరెడ్డి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని త్రిసభ్య కమిటీ నేతలకు ఆయన తెలియపరచినట్లు సమాచారం. అదేవిధంగా జిల్లాలోని మరో కీలక నేతల కూడా తనకు జిల్లా అధ్యక్షపదవిపై ఆసక్తి లేదని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

**పూర్వ వైభవం సాధించాలి..**

త్రిసభ్య కమిటీ సభ్యులు బీద రవిచంద్ర మాట్లాడుతూ.. యువనేత నారా లోకేష్ యువగళం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించామని, కడపకు వచ్చేసరికి విజయవంతం పై అనుమానం కలిగిందని, అయితే కడప ప్రజలు ఊహించినదానికంటే నాలుగింతలు విజయవంతం చేశారన్నారు. నిన్నగాక మొన్న జడ్పీటీసీలు గెలిచాం. జిల్లా ప్రజలు వైసీపీ ధుష్టపాలతో విసిగిపోయారని తెలిపారు. ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో ఐదు స్థానాలు గెలవడం పార్టీకి మంచి శుభ పరిణామం. గతంలో బద్వేల్ బిజీవేముల వీరారెడ్డి, కడపలో ఖలీల్‌భాషా, జమ్మలమడుగు శివారెడ్డి పార్టీని పెట్టని కోటగా నిలిపారని గతాన్ని గుర్తుచేశారు. అప్పటి టీడీపీ వైభవం తిరిగి ఈ ఎన్నికల్లో చూసామని, వచ్చే ఎన్నికల్లో ఏడు స్థానాలకు ఏడు స్థానాలు గెలవడం, పూర్వవైభవాన్ని తీసుకురావడమే అన్నారు. జిల్లాకు కొత్త నాయకత్వం అవసరమన్నారు. పార్లమెంట్ స్థాయి కార్యకలాపాలలో క్రమబద్ధత, సమన్వయం అవసరమని, కొత్తగా నియమించనున్న ప్రధాన కమిటీ, అనుబంధ కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీ బలం గ్రామాల నుండి పార్లమెంట్ స్థాయికి మరింత విస్తరించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

**2029లో ఏడు స్థానాల్లో గెలుపే లక్ష్యం..**

ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ జిల్లాలో ఐదు స్థానాలు గెలిచామని 2029 ఎన్నికల్లో ఏడు స్థానాలు గెలుపే లక్ష్యం చేసుకుని గెలిచి తీరాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రతి సమస్య పరిష్కరించి టిడిపి వైపు ప్రజల చూపు మరల్చే దిశగా ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలన్నారు.

**పదవులు రాలేదని నిరాశ వద్దు..**

జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. పదవులు రాలేదని నిరాశ పడవద్దు. అధిష్టానంపై ఒత్తిడి తెచ్చి పదవులు వచ్చేలా జిల్లాకు న్యాయం చేస్తా, పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో అందరూ సహకారంతో టీడీపీ అభ్యర్థి గెలుపు సాధించింది. భవిష్యత్తులోను మనమందరం సమిష్టిగా పోరాడదాం. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని నియోజక వర్గాల నుంచి నేతలు హాజరయ్యారు. ప్రధానంగా కడప ఎమ్మెల్యే ఆర్.మాధవీరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి(బీటెక్‌రవి), జమ్మలమడుగు ఇంఛార్జి సి.భూపేష్ సుబ్బరామిరెడ్డి, బద్వేల్ నియోజక వర్గ ఇంఛార్జి రితేష్‌రెడ్డి, డీసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, ప్రొద్దుటూరు నియోజక వర్గ నాయకుడు నంద్యాల కొండారెడ్డి, మల్లెల లింగారెడ్డి, సీఎం సురేష్‌నాయుడు, ముక్తియార్, ఈవీ సుధాకర్‌రెడ్డి, బి.హరిప్రసాద్, కడప పార్లమెంట్ నియోజక వర్గ మీడియా కో-ఆర్డినేటర్ జనార్ధన్, వేముల పేర్ల పార్థసారథి రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య తోపాటు పలువురు జిల్లా స్థాయి నేతలు పాల్గొన్నారు.



## యూరియా కొరత లేకుండా రైతులకు అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఫెర్టిలైజర్స్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు యూరియా అమ్మకాలు చేయాలని, అధిక ధరకు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ధరల పట్టిక సూచిక బోర్డును తప్పనిసరి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన వ్యవసాయ శాఖ, విజిలెన్స్ అధికారులు

**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విజిలెన్స్ ఆర్.వి.ఇఓ శ్రీనివాస రావు గారు, విజిలెన్స్ డిసిపిఓ గీతా వాణి గారు,పోలీసు శాఖనుండి కడప సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, వ్యవసాయ శాఖ కడప సహాయ వ్యవసాయ సంచాలకులు యస్.వి. సురేష్ కుమార్ రెడ్డి, ఖాజీపేట మండలంలోని ఎరువుల దుకాణాలనువ్యవసాయ అధికారి ఖాజీపేట ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖి చేసినారు. ఎరువులు అధిక ధరలకు అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని దుకాణదారులకు ఆదేశించడం జరిగింది.యూరియా ఇప్పటివరకు ఎటువంటి కొరత రాలేదని సహాయ వ్యవసాయ సంచాలకులు యస్.వీ. సురేష్ కుమార్‌రెడ్డి తెలియజేశారు. అలాగే అధిక ధరలకు విక్రయించినట్లు రుజువైతే వారి లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు.. రైతులు రసాయనక ఎరువులను అవసరం మేరకు మాత్రమే వినియోగించాలని తెలియజేశారు. అధికంగా యూరియా పంటల




కు వేసినట్లయితే చీడపీడల ఉధృతి పెరుగుతుందని దీని వల్ల రైతులు దిగుబడి తగ్గి,నష్టపోతారని తెలియజేశారు. రైతులకు నానో యూరియా అందుబాటులో ఉందని నానో యూరియాను పంటలకు పై పాటుగా పురుగు మందులతో కలిపి పిచికారి చేసుకోవచ్చని తెలిపారు. కావున రైతులెవరు యూరియా కొరత ఉందని ఆందోళన చెందనవసరం లేదని రైతు సేవా కేంద్రాలలోనూ ప్రైవేటు డీలర్ల వద్ద అవసరం మేరకు పంపిణీ చేస్తారని తెలిపారు.

## ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల వ్యవసాయ డివిజన్లోని పులివెందుల టౌన్ లో ఉన్న ఎరువుల దుకాణాల పైన సోమవారం జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం వ్యవసాయ శాఖ ,పోలీస్ డిపార్ట్మెంటు మరియు విజిలెన్స్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా తనిఖీకు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ఏడు ఎరువుల దుకాణాల పైన తనిఖీలు నిర్వహించగా ఇందులో భాగంగా ఆయా దుకాణాలలో సబ్సిడీ ద్వారా రైతులకు అందే ఎరువులు ముఖ్యంగా యూరియా, డిఏపి, ఎంఓపి, కాంప్లెక్స్ ఎరువులకు సంబంధించిన అమ్మకాలు కొనుగోలు వివరాలు ముఖ్యంగా యూరియాకు సంబంధించి స్టాక్ వివరాల, రైతులకు అమ్మిన వివరాలను సంబంధిత స్టాక్ రిజిస్టరు, రసీదులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. అదేవిధంగా సంబంధించి ఫారం, గోడౌన్ వివరాలను పరిశీలించడం జరిగింది. అదేవిధంగా ఆయా ఎరువుల దుకాణదారులు రైతులకు అమ్మిన వివరాలు పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా వివిధ కారణాల చేత అక్కడున్న లోపాలను గుర్తించి అందులో ఏడు దుకాణాలకు సంబంధించి సుమారు 47 లక్షల రూపాయలు విలువ చేసి వివిధ రకాల ఎరువులను తాత్కాలికంగా వాటి అమ్మకాలను నిలుపుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్వి రమణ అదేవిధంగా విజిలెన్స్ డిపార్ట్మెంట్ హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ మరియు స్థానిక మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 28వ తేదీ నుంచి పులివెందుల శ్రీ రంగనాథ స్వామి నూలు పూజ పవిత్రోత్సవాలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలో వెలసిన పురాతన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఈనెల 28వ తేదీ నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు నూలు పూజ పవిత్రోత్సవాలు నిర్వహిస్తు న్నట్లు ఆలయ చైర్మన్ చింతకుంట సుధీ కర్ రెడ్డి, ఈవో కె.వి.రమణ తెలిపారు. ఈనెల 28 తేదీ నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు ఉదయం స్వామివారి మూలవిరాట్ కు ప్రత్యేక అభిషేకాలు ప్రతిరోజు నిర్వహిస్తారు అన్నారు. ప్రతిరోజు సాయంత్రం వేళ వివిధ వాహనాలపై స్వామివారి ఉత్సవమూర్తులను కొలువు తీర్చి వాహన సేవ పూజలు నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 5వ తేదీన శ్రీరంగని భక్తులైనటువంటి చల్లా వంశీయుల ఆధ్వర్యంలో శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవిల కల్యాణోత్సవం ఉంటుందన్నారు. అదే రోజు స్వామివారి కల్యాణం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కూడా ఉంటుం దన్నారు. ఆగస్టు 28 తేదీన స్వామి వారికి హనుమద్ వాహన సేవ ఉం టుంది. 29వ తేదీన సింహ వాహన సేవ, 30వ తేదీన గరుడ వాహన సేవ, 31వ తేదీన ఆదిశేష వాహన సేవ, సెప్టెంబర్ ఒకటవ తేదీన చంద్రప్రభ వాహన సేవ, రెండవ తేదీన హనుమద్ వాహన సేవ, మూడో తేదీన అశ్వ వాహన సేవ, నాలుగో తేదీన హంస వాహన సేవ, ఐదవ తేదీన గజవాహన సేవ నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారికృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ అడ్మిషన్లు ప్రారంభం

**కడప రిమ్స్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ వైద్య కళాశాల, కడపలో ఎంబిబిఎస్ కోర్సుకు స్టేట్ కోటా కింద అడ్మిషన్లు నేటి (ఆగస్టు 26) నుంచి ప్రారంభమయ్యాయి. మొత్తం 175 ఎంబిబిఎస్ సీట్లలో, 149 సీట్లు రాష్ట్ర కోటా కింద అభ్యర్థులకు కేటాయించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జమున తెలిపారు. ఈ 149 సీట్లకు సంబంధించిన మొదటి విడత అడ్మిషన్లు ఆగస్టు 26 నుండి ఆగస్టు 29 వరకు నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. అర్హత కలిగిన విద్యార్థులు సూచించిన తేదీల్లో అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థుల శ్రమదానం



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందులలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల బీకాం విద్యార్థులు శ్రమదానం నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులు ఆలయ ప్రాంగణంలోని పిచ్చిమొక్కలు, చెత్తా చెదారాన్ని తొలగించారు. రోడ్లను పరిచారు. పరిసరాలను అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కెవి రమణ విద్యార్థులకు శ్రీ రంగనాథ స్వామి చరిత్ర పుస్తకాలను అందజేశారు. విద్యార్థుల కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏపీజేయు రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు, ప్రిన్సిపాల్ వై ఎన్ రెడ్డి, ఆలయ సిబ్బంది విజయ్ హిందూ ప్రతినిధి జై కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ విభాగ సమస్యల పరిష్కారానికి కృషి

### జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.రవి





**కడప టౌన్, మేజర్‌న్యూస్:** విజిలెన్స్ విభాగంలోని సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని స్టేట్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ కడప జోన్ నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లకొండ రవి అన్నారు. విజయవాడలో సోమవారం జరిగిన స్టేట్ విజిలెన్స్ అండ్ సెక్యూ రిటీ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేయడం జరి గింది. కడప జోన్ తరపున కడప డిపోలో పనిచేస్తున్న ఆర్టీసీ కానిస్టేబుల్ గుండ్ల కొండ రవిని వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరి గింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన స్టేట్ ప్రెసిడెంట్ తీగల వెంకటేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సెక్రటరీ అంకినీడు జోనల్ ప్రెసిడెంట్ రఘునాథరెడ్డికి, జోనల్ సెక్ర టరీ నాయుడుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఏపీ అమరావతి జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు రవికి పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. డ్యూటీ లేని సమయంలో అనాథలకు అంత్యక్రి యలు, పేదలకు అన్నదానం,ఆపదలో ఉన్న వారికోసం రక్తదానం మొదలగు సేవా కార్యక్రమాలు గత 15 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారని ఆయన అభినందించారు.

## మండలంలో కండముచ్చు కోతి దాడులు పట్టించుకోని అటవీ అధికారులు



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలో కొండముచ్చుల ఉన్మాదం పెరుగుతోంది. వారం రోజుల వ్యవధిలోనే ఐదుగురిపై దాడి జరగడం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురి చెందారు.గునకనపల్లి గ్రామం,ఈ దాడులకు కేంద్రమైంది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గత శుక్రవారం కొండముచ్చు దాడికి గురై దవడభాగంలో తీవ్రంగా గాయపడ్డాడు. లోపత్నూతలకి చెందిన మరో వ్యక్తిని కొండముచ్చు దాడి చేసి గాయ పరిచింది. గునకనపల్లి గ్రామానికి చెందిన మరోవ్యక్తి సోమవారం అతని దగ్గర కూర్చొని పళ్ళు ఎగిలిచ్చి ఒక్కసారిగా అతనిపై దాడిలో ముఖంపై గాయాలపాలయ్యాడు. కొండముచ్చులు పగలు రాత్రి తేడా లేకుండా గ్రామంలో తిరుగుతున్నాయి. చిన్నపిల్లల మీద పడితే పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించలేము అని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల వాఖ్యానాల ప్రకారం, గతంలో చిరుతలు, హైనల కలకలం తగ్గకముందే ఇప్పుడు కొండముచ్చు దాడులు పెరగడం భయాందోళనలకు దారితీస్తోంది. అడవి మృగాలు వరుసగా జనావాసాలపైకి రావడానికి కారణం ఏమిటో అర్థంకాక మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.మా ఫిర్యాదులు అటవీశాఖ వద్ద పెండింగ్‌లోనే ఉన్నాయి. అధికారులు పట్టించుకోవడం లేదు. ఏదైనా ప్రాణనష్టం జరిగాకే చర్యలు తీసుకుంటారా?" అని గునకనపల్లి ప్రజలతో పాటు మండల ప్రజలు మండిపడుతున్నారు.

## విద్యుత్ స్తంభం మార్చండి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణం ముస్లిం కోట వీధి 9వ వార్డులో రోడ్డుపైన విద్యుత్ స్తంభం ఒరిగి ఇళ్లపై పడే పరిస్థితి ఉందని, ఆ విద్యుత్ స్తంభం పై భాగం పూర్తిగా చెడిపోయి కింద పడుతుందో తెలియని పరిస్థితిలో ఉందని దానిని వెంటనే తీసివేసి కొత్త స్తంభాన్ని పునరుద్ధరించాలని పోరుమామిళ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అన్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ముస్లిం కోటలోని ఒరిగి ఉన్న విద్యుత్ స్తంభాన్ని స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించి, వర్షం పడితే తడిసి ఇళ్లపై పడే పరిస్థితి ఉందని, పొరపాటుగా ఏదైనా సంఘటన జరిగి ప్రాణనష్టం కూడా జరిగే పరిస్థితి కనిపిస్తుందని ఆయన విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపుగా మూడు సంవత్సరాల నుంచి ఈ విద్యుత్ స్తంభం పై స్థానిక ప్రజలు, నాయకులు అనేకమార్లు ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోయారు. ఈ సమస్యపై విద్యుత్ అధికారులు పరిష్కరించకపోతే స్థానిక ప్రజలతో విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

## బాడీ బిల్డర్ పవన్ ఇండియాకు పతకం సాధించడం గర్వకారణం

### కడప బాడీ బిల్డర్స్ అసోసియేషన్



**కడప టౌన్, మేజర్ న్యూస్:** కడప నగరం లోని బాడీ బిల్డర్స్ అసోసియేషన్ కార్యాలయం నందు ఇటీవల ఏషియన్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా బ్యాంకాక్ లో నిర్వహించిన 57వ మిస్టర్ ఏషియా బాడీ బిల్డింగ్ పోటీలో 100 కేజీలు పైబడి విభాగంలో భారతదేశ నుంచి ప్రాతినిధ్యం వహించిన ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు, ఏలూరు నివాసి కోడూరు పవన్ కుమార్ సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన పవన్ కి కడప బాడీ బిల్డర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి యూనుస్ బాషా ఆధ్వర్యంలో సోమవారం కేక్ కటింగ్ చేసి పవన్ కుమార్ కి అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు అసోసియేషన్ చైర్మన్ ఇ వి కుమార్, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్ రషీద్, అసోసియేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎం డి తాహిర్ లు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ముందుగా ఇండియా కి మంచి పేరు తెచ్చిన పవన్ కి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ది ఆంధ్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధిగా సాధించిన ఈ విజయానికి అసోసియేషన్ అధ్యక్షులు స్వామి రమేష్ కుమార్ , ప్రధాన కార్యదర్శి వాడపల్లి శ్రీనివాసరాజు, టి.ఎ.బి.బి.ఎ అఫీషియల్స్, జిల్లా కార్యదర్శులు, శిక్షకుడు లక్ష్మణ్ కు కూడా శుభాకాంక్షలు తెలిపారు.పవన్ కుమార్ రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మన అసోసియేషన్ బాడీ బిల్డర్స్ కు వెన్నుముక లాగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ ప్రతినిధులు విజయ్ కుమార్, రాజా, రమణ,మహబూబ్ బాషా, జిమ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మలకత్తువను సందర్శించిన సీఐ, ఎస్ఐ.



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మరియు ఎస్సై కొండారెడ్డిలు గణేష్ విగ్రహాల నిమర్జనం చేసే రోజు పట్టణంలోని మలకత్వ వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు కరెంటు, బారికేడ్లు, క్రేన్ వంటి సదుపాయాలు కల్పిస్తామన్నారు.సీఐ మరియు ఎస్ఐ లు సోమవారం సాయంత్రం మలకత్తువను సందర్శించారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం

## నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి.వివిధ శాఖల ద్వారా అందిన ఆన్లైన్ అర్జీలను చాలా మంది అధికారులు ఇంకా ఓపెన్ చేయడం లేదని ఇలాంటివి మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలన్నారు. 48 గం లో అధికారులందరరూ వివరణ ఇవ్వాలన్నారు. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జిలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు.వచ్చే సోమవారం లోగా పెండింగ్ లో ఉన్న అర్జీలను నాణ్యతతో పారదర్శకంగా పూర్తి



చేయాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారాప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు..**

బి. మఠం మండలం మల్లే పల్లి గ్రామానికి చెందిన ఎన్ రాజు మా ఊరు నందు సొంత భూమి ఉందని ఆ భూమిని ఆక్రమించారని తగు విచారణ జరిపించి మా భూమిని మాకు ఇప్పించాలని కోరుతూ అర్జీని సమర్పించారు. ఆర్ఎస్ కొండాపురం మండలానికి చెందిన గంగా ప్రసాద్ మా సొంత భూమినీ 22ఏ కింద ఆన్లైన్లో చూపించారని, విచారణ జరిపించి 22ఏ కింద తొలగించి మా భూమి మాకు రిజిస్ట్రేషన్ చేయించగలరని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి వెంకటపతి, మెప్మా పీడీ కిరణ్ కుమార్, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రిమ్స్ రంగస్వామి,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా వెంకట సుబ్బారెడ్డి

## బద్వేల్ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు జిల్లా అధ్యక్షునిగా మూడవసారి ఎన్నిక



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వెంకటసుబ్బారెడ్డి వరుసగా మూడోసారి వైఎస్ఆర్ కడప జిల్లా హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునుగా హ్యాట్రిక్ పొందడం ఆనందంగా ఉందని పలువురు ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. గతంలో వరుసగా మూడుసార్లు ప్రధాన కార్యదర్శిగా కూడా హ్యాట్రిక్ సాధించిన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార దిశగా ఆయన చేసిన సేవలకు గుర్తింపు సందర్భమును పురస్కరించుకొని, పాఠశాల ఉపాధ్యాయులు, నాన్-టీచింగ్ సిబ్బంది అందరూ కలిసి ఆయనను ఘనంగా సన్మానిస్తూ ఉపాధ్యాయ బృందం తరఫున మెమెంటో బహుకరించ బడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై చూపిన అభిమానానికి ధన్యవాదాలు తెలియజేసిన హెడ్‌మాస్టర్ ఉపాధ్యాయులందరికీ ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధ్యాయులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన కోరారు. అలాగే విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ప్రతిఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ జి. భారతి, జూనియర్ కళాశాల ఇంచార్జ్ ఈ. జకరయ్య, ఫస్ట్ అసిస్టెంట్ గా. రామయ్య మరియు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు మరియు నాన్-టీచింగ్ సిబ్బంది అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

# డిజిటల్ లావాదేవీల అవగాహన సదస్సుకు అపూర్వ స్పందన

**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** డిజిటల్ లావాదేవీలు ఎంతో ఉపయోగకరమని భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజర్ కే.రాజవంశవర్ధన్ పిలుపునిచ్చారు. సోమిరెడ్డిపల్లి గ్రామ సచివాలయం 3 నందు హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ వారి సౌజన్యంతో డిజిటల్ లావాదేవీలు సైబర్ క్రైమ్స్ పై పొదుపుసంఘాలమహిళ లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ నిత్య జీవితములో ప్రతి ఒక్కరికి డిజిటల్ లావాదేవీలు ఎంతో అవసరం అని తమ కుటుంబ సభ్యులకు తమ పిల్లలకు డిజిటల్ పేమెంట్ ద్వారా త్వరితగతిన డబ్బులు పంపించుకోవడం బ్యాలెన్స్ తెలుసుకోవడం బ్యాంకుకు రాకుండా సమయాన్ని వృధా చేసుకోకుండా డిజిటల్ లావాదేవీల ద్వారా ప్రతి ఒక్కరూ కూడా ఆర్థిక లావాదేవీలు కొనసాగించడమే ఆర్థిక అక్షరాస్యతకు మూలం అలాగే డిజిటల్ లావాదేవీలు పట్ల అప్రమత్తంగా ఉంటు సైబర్ ఆర్థిక నేరాల పైన అవగాహన పెంపొందించుకుంటూ మన తోటి వారికి తెలియజేస్తూ బ్యాంకు సేవలను పొందుతూ బ్యాంకు యొక్క సామాజిక పథకాలను ఇన్సూరెన్స్ పథకాలను ప్రతి ఒకరు తీసుకోవాలని బ్యాంకు సేవలను సద్వినియోగము చేసుకొవాలన్నారు ఏపీజీబీ రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ జి కృష్ణారెడ్డి మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా ఆర్థిక లావాదేవీలు కొనసాగిస్తూ మీ మీ బిడ్డలకు ఎడ్యుకేషన్ లోన్ ద్వారా ఉన్నత చదువులు చదివించి జీవితంలో స్థిరపడాలని కోరారు, హెల్త్ ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ కె ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, పొదుపు మహిళలు సైబర్ క్రైమ్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని మొబైల్ గేములు స్క్రీన్షాట్లు సోషల్ మీడియాలో ఫిషింగ్




కాల్స్ ఫిషింగ్ కాల్స్ లోన్ యాప్స్ పట్ల అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు పొదుపు సంఘాల సిసి సీతారామిరెడ్డి మాట్లాడుతూ పొదుపు గ్రూపు సభ్యులు బ్యాంకుల ద్వారా పొదుపు డబ్బులు దాచుకుని దానిపట్ల ఏటీఎం కార్డులు మొబైల్ బ్యాంకింగ్ పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. హెడ్స్ సంస్థ అధ్యక్షుడు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ, సైబర్ క్రైమ్స్ కు గురైన వారికి 1930 ఫోన్ కాల్స్ శ్రీరామరక్ష లాంటిది అన్నారు, ఈ సందర్భంగా సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించే పోస్టర్స్ పాంప్లెట్స్ ను విడుదల చేశారు ,రాట సంస్థ కళాకారుల బృందం సైబర్ క్రైమ్స్ పై తమ పాటల ద్వారా అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో సోమిరెడ్డిపల్లి పంచాయతీ వెల్ఫేర్ అధికారి పీరయ్య పొదుపు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

# ఫిషర్ మ్యాన్ సొసైటీ సర్వ సభ్య సమావేశం

## యఫ్‌డిఓ బాలరాజు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారి మఠం మండల పరిధిలో బ్రహ్మసాగర్ రిజర్వాయర్ పరిధిలో గల మత్స్య క్షేత్రం నందు సోమవారం యఫ్ డి ఓ బాల రాజు అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బాలరాజు మాట్లాడుతూ మత్స్య సహకార సంఘం యొక్క సభ్యులు సంఘాన్ని అభివృధి చేసుకోవాలని, ఇందులో భాగంగా సొసైటీకి నూతన పాలక వర్గం ఏర్పాటు చేసుకొని, అలాగే సొసైటీ అకౌంట్ ఓపెన్ చేయాలని మరియు మీరు అందరూ కలసి మెలసి సొసైటీని అభివృధి చేసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే అందరూ కలసి మీటింగ్ ఏర్పాటు చేసుకొని పరిష్కరిచుకోవాలని,మరియు సొసైటీ అభివృధి కొరకు డిపార్ట్మెంట్ తరపున నా సహకారం ఎప్పటికి ఉంటుంది అని తెలియచేసారు. ఈ సమావేశం ముఖ్య ఉద్యేసం ఏమిటంటే నూతన కార్యవర్గం ఎలక్షన్స్ జరుపుటకు ప్రభుత్వ నియమ, నిబందనల ప్రకారం ఫైనల్ సర్వ సభ్య సమావేశం నిర్వహించమన్నారు. ఈ విషయమై సభ్యులు అందరు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో మత్స్య క్షేత్ర అభివృధి అధికారులు, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మత్స్య సహకార సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దూదేకుల పొలిటికల్ జేఏసీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా మురారి చింతల బాబా హుస్సేన్ ఎంపిక



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని మురారిచింతల గ్రామ సర్పంచ్ షాహీరా భర్త బాబా హుస్సేన్‌కు మంచి అరుదైన అవకాశం కల్పించారు. ఆంధ్రప్రదేశ్ నూర్ భాషా ముస్లిం దూదేకుల పొలిటికల్ జేఏసీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా రాష్ట్ర కమిటీ ద్వారా ఎంపికయ్యారు. బాబా హుస్సేన్ ఇప్పటికే వైఎస్ ఆర్సీపీ సచివాలయ కన్వీనర్‌గా చురుగ్గా పని చేస్తున్నారు. మురారి చింతల గ్రామపంచాయతీలో దిగువపల్లె గ్రామం అయితే నేమి ఈ గ్రామాలలో ఆయన మంచి గుడ్ నేమ్ ఉందని ఆ గ్రామస్తులే అంటుంటారు.ఈ నియామకం మురారిచింతల గ్రామానికి అరుదైన గౌరవంగా పలువురు అభిప్రాయపడ్డారు. దూదేకుల పొలిటికల్ అధ్యక్షులు బాబా హుస్సేన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకేసుల బాదుల్లా, రాష్ట్ర ఉపాధ్యక్షులు పగిడల పెద్దన్నలకు రాష్ట్ర కమిటీ కి బాబా హుస్సేన్ కృతజ్ఞతలు తెలిపారు. దూదేకుల సమాజం రాజకీయంగా మరింత బలపడేలా, ప్రతినిధ్యాన్ని సాధించుకునేలా అహర్నిశలు కృషి చేస్తాను. ఆయన అన్నారు. అలాగే దూదేకుల సమాజానికి రాజకీయ అవకాశాలు సాధించే దిశగా అహర్నిశలు కృషి చేస్తాను అని బాబా హుస్సేన్ తెలిపారు.

# మేఐహెల్ప్‌యు ఫౌండేషన్‌కి రూ.10 వేలు విరాళం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా సోమవారం ఒక పబ్లిక్ ప్రదేశంలో స్నేహితుల బృందం విహరించుచుండగా, మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణరావు కలుసుకున్నారు. ఆ ఎన్జీవో చేపడుతున్న పేదల సంక్షేమ కార్యక్రమాలు, సేవాయజ్ఞం చూసి మిత్రులు అమితంగా ఆకట్టుకున్నారు. దాంతో, వెటర్నరీ డాక్టర్ శ్రీధర్ రెడ్డి, గుండ్లూరు చిన్న, మాచీ శివ, రంగనాథం, శ్రీను గునిసెట్టి, రమేష్ కుమార్, బాబు, బంగార్ రెడ్డి, శ్రీను (గోల్డ్‌స్మిత్), నారాయణ రెడ్డి, మాధవ్ రెడ్డి కలిసి రూ.10వేలు విరాళం అందజేశారు. చైర్మన్ మోరే లక్ష్మణరావు, ఫౌండేషన్ సభ్యులు అందరూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## సంస్కృతికి సంచార జాతులు వారధులు

– బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** సంచార జాతులు సదాచార వారసులని, సంస్కృతికి వారధులని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. సోమవారం బిజెపి నాయకులతో కలిసి సంబంధిత కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల 30న నిర్వహిస్తున్న సంచార, అర్ధ సంచార విముక్త జాతుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వీరు దేశవ్యాప్తంగా తిరుగుతూ కళలకు మనుగడ కలిగిస్తూ ఆచారాలకు రూపం ఇచ్చారన్నారు. సనాతన ధర్మానికి వారధులుగా సాంస్కృతిక వైభవం పునరుద్ధరణ కోసం బాటలు వేస్తున్నారన్నారు. సంచార జాతుల వారిని గుర్తించి ఈనెల 30న బిజెపి ఆధ్వర్యంలో సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభ ద్వారా వివిధ సంచార జాతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని, ఈ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈశ్వర్ రెడ్డి, బొమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి, రామచంద్రారెడ్డి, సునీల్, సుమన్, రవి యాదవ్ నాయకులు పాల్గొన్నారు.

## మా కాలనీ అభివృద్ధికి మోక్షం ఎప్పుడో



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల పురపాలక సంఘం పరిధిలో ఒకటో వార్డు లో ఉన్న ప్రకాష్ నగర్ కాలనీలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఆ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు , కౌన్సిలర్ ప్రశాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షం పడితే చాలు కాలనీలోనే ప్రధాన వీధిలో రోడ్ల పైన నీరు నిలిచి దుర్గంధం వెదజల్లతో ఉంటుందన్నారు .ఈ విషయంపై పలుమార్లు మున్సిపల్ అధి కారులకు తెలియ జేశామన్నారు. అంతేగాక కాలనీ లో విద్యుత్ స్తంభాలు కొరతగా ఉన్నా యన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీలో సిమెంట్ రోడ్లు త్వరగా వేయాలని కోరారు. ఈ విషయంపై ఇదివరకే మున్సిపల్ కమిషనర్ శేషఫణి ని కలిసి కాలనీ అభివృద్ధిలో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరినట్లు ఆయన తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి యోగాసన పోటీలకు ఎంపిక

– విజేతలకు ప్రశంస పత్రాలు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో రాష్ట్రస్థాయి యోగాసన పోటిలకు ఎంపికైనట్లు అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్, కార్యదర్శి తేజేంద్ర లు పేర్కొన్నారు. సోమవారం స్థానిక శ్లోక పాఠశాలలో జరిగిన ఈ పోటీల్లో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ, కడప, పులివెందుల, తొండూరు తదితర ప్రాంతాల నుంచి దాదాపు 70 మంది యోగాసన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటిలకు ముఖ్య అతిథులుగా ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, నిర్వహణ కోఆర్డినేటర్ పవన్ కుమార్, శ్లోక పాఠశాల కరస్పాండెంట్ నవనీశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సురేంద్ర హజరై విజేతలకు పతకాలు, ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొంది, జిల్లాకు పతకాలతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. విజేతలుగా ఎంపికైన వారు వచ్చే నెల సెప్టెంబర్ 6,7 తేదిల్లో తూర్పు గోదావరి జిల్లా, ద్వారక తిరుమలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. టోర్నమెంట్ అబ్జర్వర్ మనోహర్ రెడ్డి, టెక్నికల్ రిఫ్రి కేశవ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 5 నుంచి దేవుని కడప ఆలయంలో పవిత్రోత్సవాలు

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** దేవుని కడపలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో సెప్టెంబరు 5 నుంచి 7వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. సెప్టెంబరు 4న సాయంత్రం పుణ్యాహవచనం, విష్వక్సేన పూజ, మృత్సంగ్రహణం, అఖండ దీపారాధన, అంకురార్పణ నిర్వహిస్తారు. సెప్టెంబరు 5న ఉదయం చతుష్టార్చాన, అగ్ని ప్రతిష్ట, పవిత్ర ప్రతిష్ట, సాయంత్రం యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 6న పవిత్ర సమర్పణ, పవిత్ర హెూమాలు, సెప్టెంబరు 7న పూర్ణాహుతి, పవిత్రవితరణ, స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తుల ఊరేగింపు జరుగనున్నాయి. ఆలయంలో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుంటాయి. వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

## ఉచిత వినాయక మట్టి విగ్రహాలు పంపిణీ

**పొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకుని మంగళవారం పర్యావరణం పరిరక్షణలో భాగంగా ప్రొద్దుటూరు మరియు పరిసర ప్రాంత ప్రజలకు శివాలయం వీధి నందు గల నెక్ట్ షో రూమ్ (బి.వి.యస్.హాల్ ) ఎదురుగా గల టీ.వి. షోరూమ్ వద్ద ఉచితంగా మట్టి వినాయక విగ్రహములు 26వ తేదీన సాయంతం 4గ పంపిణీ చేయడం జరుగునని సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే గత 4 సంవత్సరంలో నుండి పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రజలకు మా సంస్థలోని సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమము నిర్వహించబడుతున్నదని వివరించారు.

## మత్తు వ్యసనం లేకుంటేనే సమాజంలో గౌరవం

డాక్టర్ హరిపుల్ల – ప్రతి విద్యార్థి ఉత్తమ పౌరులు గా ఎదగాలి – ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి
– కుటుంబం లోని మత్తు బానిసలను మార్చగలిగే శక్తి విద్యార్థికి ఉంది

**తొండూరు మేజర్‌న్యూస్ :** మత్తు వ్యసనం లేనప్పుడే సమాజం లో గౌరవం లభిస్తుంది అని ప్రాథమిక వైద్యాశాల వైద్యులు డాక్టర్ హరిపుల్ల పేర్కొన్నారు. తొండూరు మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం మాదక ద్రవ్యాల నివారణ పై నిర్వహించిన అవగాహనా కార్యక్రమం లో ప్రాథమిక వైద్యాశాల వైద్యులు డాక్టర్ హరిపుల్ల మాట్లాడుతూ మద్యపానం, ధూమపానం, గంజాయి, బ్రౌన్ షుగర్ లాంటి మత్తు పదార్థాల అలవాటు తో మానవ శరీరం లోని అవయవాలు దెబ్బ తిని అనారోగ్యం పాలై కుటుంబం ఆర్థికంగా వెనకబడి పిల్లల పోషణ భారమై రేపటి పౌరులు గా ఎదగవలసిన బాల్యాన్ని బానిసలుగా చేయడమే కాకుండా సమాజం లో గౌరవాన్ని కోల్పోవడం కన్నా, మత్తు వ్యసనాలు లేకుంటేనే సమాజం లో గౌరవం దక్కుతుంది అని అన్నారు. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కష్టాన్ని, గురువుల కృషి ని మరవకుండా, మంచి స్నేహితులను ఎంచుకుని, భవిష్యత్ ప్రణాళిక లతో ఉత్తమ పౌరులు గా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రుల కు మరియు




కుటుంబ సభ్యులకు వారి పిల్లలే వారికి స్థిరాస్థి కావున ఒకవేళ కుటుంబం లోని వ్యక్తులు మత్తు పదార్థాలకు బానిసలుగా ఉంటే వారిని వాటి బానిసత్వం నుండి విముక్తి చేయగలిగే శక్తి విద్యార్థి కి ఉంది కావున తగిన ఆలోచన, ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తే తప్పకుండ అలాంటి వారిలో మార్పు తెచ్చి సమాజ హితులు గా తయారు చేసే అవకాశం ఉందన్నారు.అనంతరం ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులచే మత్తు పదార్థాల వలన కలిగే దుష్పరిణామాలను తెలియజేసే పోస్టర్ లను విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## నీటి వనరుల నిర్వహణ పుస్తకం ఆవిష్కరణ

వై.వీ.యూ. భూగర్భ శాస్త్ర ఆచార్య బృందానికి వీసీ ప్రశంస



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** గ్రౌండ్ వాటర్ రిసోర్స్ మేనేజ్మెంట్ అండ్ ప్లానింగ్ స్ట్రాటజీస్: ఏ జియో స్పేషియల్ అప్రోచ్: వాల్యూం 1 అనే పుస్తకాన్ని వై.వి.యూ.. ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఆవిష్కరించారు. పుస్తక రచయిత భూగర్భ శాస్త్రం విభాగపు హెడ్ ఆచార్య వంగల సునీత వారి బృందాన్ని అభినందించారు. సోమవారం తన చాంబర్లో జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆచార్య శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆచార్య వంగల సునీత రాసినా ఈ పరిశోధన పుస్తకం ప్రతిష్టాత్మక స్ప్రింగర్ నేచర్ వాటర్ బుక్ సిరీస్ లో ప్రచురితం కావడం ప్రశంసనీయం అన్నారు.. ఈ పుస్తకం అధునాతన రిమోట్ సెన్సింగ్, జి.ఐస్. అండ్ మెషిన్ లెర్నింగ్ పద్ధతులను అనుసరించి భూగర్భ జలాల నాణ్యత, కాలుష్య కారకాల అంచనా, నీటి నాణ్యత పై మానవ కార్యకలాపాలు, పర్యావరణ మార్పుల పాత్ర, మానవుల ఆరోగ్యం పై నీటి కాలుష్య ప్రభావం వాటికీ తగ్గ వాటర్ మేనేజ్మెంట్ పద్ధతుల గురించి విస్తృతంగా వివరిస్తుంది రచయిత సునీత పేర్కొన్నారు. ఈ పుస్తక రచన పరిశోధనలో తనతో పాటు బండి మురళీధర రెడ్డి, మన్నల ప్రసాద్, వై. సుదర్శన రెడ్డి, బడపల్లి ప్రదీప్ కుమార్ బాలాజీ ఇటికెల ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య పద్మ , ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాస్, జియాలజి ఆచార్యులు రఘుబాబు, జయరాజు, డా.శ్రీనివాస గౌడ్, పీఆర్ సెల్ డైరెక్టర్ సరిత పుస్తక రచయిత ను అభినందించారు..

## శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** బొల్లవరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి సోమవారం కొలువుదీరింది. ధర్మకర్తల మండలి నూతన చైర్మన్ గా దాదిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కమిటీ మెంబర్లుగా పి.రాధ, జి.రాజేశ్వరి, సి.సావిత్రి, ఆర్.ప్రసాద్, జి.శివనాగిరెట్టి, వై.శ్రీనివాసుల రెడ్డి, ధనుంజయ శర్మ, ఎక్స్ అఫీషియో మెంబర్ గా లక్ష్మినారాయణ శర్మ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సి.ఎం సురేష్ నాయుడు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి నూతన ధర్మకర్తల మండలి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇ.వి. సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు వి.ఎస్. ముక్తియార్, ఆసం రఘురామి రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, చెన్నమరాజు పల్లె సహకార సంఘం చైర్మన్ పల్లేటి చంద్రశేఖర్ రెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, లింగాపురం ఏజిఆర్ బ్యాంకు చైర్మన్ సిద్ధారెడ్డి నాగముని రెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్, వద్ది బాలుడు, స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ రమణ, యనమల సుబ్బారెడ్డి, యనమల రాజా, ధనిరెడ్డి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA
కడప జిల్లా
మంగళవారం
26 ఆగష్టు 2025

# శివయ్యకు ప్రత్యేక పూజలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో పరమశివునికి సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మాల్లో భాగంగా తెల్లవారుజామున నుండి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర శివ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అబి షేకం భస్మాభిషేకం సహస్రనామ అష్టోత్తర శతనామావళి, లింగాష్టకం, తదితర పూజా కార్యక్రమాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సూద్దిక రెడ్డి నిర్వహకులు మాట్లాడుతూ సోమవారాన్ని పురస్కరించుకొనిసోమ ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండోమెంట్ సిబ్బంది ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించిన మునిసిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోని భాకరాపురం లోని అర్బన్ హెల్త్ సెంటర్ నందు అమెరికా లో ఉంటున్న పులివెందుల వాసి తిరుమల రెడ్డి మరియు శంకర్ నేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వైయస్ మనోహర్ రెడ్డి సందర్శించి ప్రజలకు అందిస్తున్న చికిత్స ల గురించి తెలుసుకున్నారు , స్వయంగా ఆయన కంటి పరీక్షలు చేయించుకొని వారు కల్పిస్తున్న వైద్య సేవలను కొనియాడారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ గతం లో కూడా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడానికి వైఎస్ మనోహర్ రెడ్డి ఎన్నో సౌకర్యాలు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమం దిగ్విజయం కావడానికి ఎంతో కృషి చేశారని ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, వైస్ చైర్మెన్ హఫీజ్ పట్టణ ఉపాధ్యక్షులు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్,కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు రంగాపురం మధు, కొంగనపల్లి రవి, పద్మనాభ రెడ్డి, ఆర్యవైశ్య నాయకులు సాయిబాబు , బాబు, శంకర్ నేత్రాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమావేశం

### సి.ఐ. చల్లని దొర



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** మండలంలోని పలు గ్రామాలలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల నిర్వాహకులను సోమవారం ఉదయం పెండ్లిమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ చల్లని దొర సమావేశపరిచి వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని, విగ్రహ ఊరేగింపు, నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకూడదని,అలాగే రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మహిళల భద్రత గురించి కూడా వారికి అవగాహన కల్పించారు..

# పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనాలు ఇవ్వాలి

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీకి పెండింగ్లో ఉన్న దాదాపు ఐదు నెలల వేతనాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గారికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ నగర అధ్యక్ష కార్యదర్శులు చంద్రారెడ్డి ,వెంకటసుబ్బయ్య, ఆప్కాస్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్, రామ్మోహన్ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా జిల్లాలో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీకి గత ఐదు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. సేవా సుప్రీం కాంట్రాక్టర్ నిమ్మకు నీరెత్తినట్లువ్యవ రిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా 365 రోజులుగాను ఒక్కరోజు కూడా సెలవు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పిఎఫ్ ,ఈఎస్ఐ అప్డేట్ కట్టడం లేదన్నారు. అంతే కాకుండా 18600/ ఇవ్వాల్సి ఉండగా కేవలం 7000 /నుంచి 8000 /మించి ఇవ్వడం లేదన్నారు .కనుక వెంటనే వేతనాలు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ గారిని విజ్ఞప్తి చేశారు .

# అక్రమ నిల్వలు,బ్లాక్ మార్కెట్ అమ్మకాలు చేయొద్దు

### పెండ్లిమర్రి సి.ఐ. చల్లని దొర



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ చల్లని దొర సోమవారం నాడు మండలంలోని వెల్లటూరు విత్తన మరియు ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విత్తన ఎరువుల దుకాణాల డీలర్ల తో ఆయన మాట్లాడుతూ, యూరియా కొరతకు సంబంధించిన ప్రభుత్వ విధానాలను గురించి వారికి అవగాహన కల్పించారు.. స్టాక్ రిజిస్టర్ను పరిశీలించి అక్రమ నిల్వలు మరియు , బ్లాక్ మార్కెట్ అమ్మకాల గురించి వారిని హెచ్చరించారు.

# ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వద్దు... మట్టి విగ్రహాలు ముద్దు

### - పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వద్దు..మట్టి విగ్రహాలు ముద్దు అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పర్యావరణం కన్నతల్లి లాంటిదని, ప్రాణుల మనుగడ పర్యా వరణంపై ఆధారపడి ఉంటుందన్నారు. పర్యా వరణాన్ని పరిరక్షించుకోవడం, కాపాడు కోవడం మనందరి బాధ్యతన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో కూడిన భారీ వినాయక విగ్రహాలను ప్రతిష్టించడం, పూజలు చేయడం, తర్వాత నిమజ్జనం చేయడం ద్వారా జల కాలుష్యం జరుగుతా ఉందన్నారు. దీని వల్ల జలాశయాల్లోని చేపలు, జలచరాలు రసాయన ప్రభావంతో చనిపోతున్నట్లు వెల్లడించారు. ఆ నీరు త్రాగు, సాగుకు ఉపయోగ పడడం లేదన్నారు. మానవ మనుగడకే ప్రమాదం ఏర్పడతా ఉందని, రసాయనాలతో కలుషితం కావడం, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ కరిగిపోకుండా అలానే ఉండిపోతుందన్నారు. మట్టితో చిన్న విగ్రహాలను ఏర్పాటు చేస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. భక్తులు, ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే డీజే, క్యాబరే డ్యాన్స్, ఐటమ్ సాంగ్స్ పెట్టడం కనిపిస్తుందని, దీనికి తోడు ట్రాఫిక్ సమస్య, బలవంతపు చందా వసూలు చేయడం జరుగుతోందన్నారు. వినాయక విగ్రహ ప్రతిష్ట, పూజలు, నిమజ్జనం పవిత్రమైన ఆధ్యాత్మిక భక్తితో కూడిన వాతావరణంలో జరగాలన్నారు.

# తొలగించిన దివ్యాంగుల పెన్షన్లను పునరుద్ధరించాలి

### పులివెందులలో వికలాంగుల ధర్నా. - అవయవాలులేని వికలాంగుల కడుపు కొట్టడమేనా సుపరిపాలన అంటే”

### - వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షులు చాగలేటి భాస్కర్

**పులివెందుల. మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్లు తొలగించినందుకు నిరసనగా వికలాంగుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పులివెందుల పట్టణం అంబకపల్లి రోడ్డు లోని మినీ సెక్రటేరియట్ నందు గల ఆర్డీవో కార్యాలయం ఎదుట దివ్యాంగులు ధర్నా నిర్వహించారు. అన్యాయంగా తొలగించిన నిజమైన వికలాంగుల పెన్షన్లు అర్హులైన వారికి పునరుద్ధరించాలని, ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చేందుకు కూటమి నాయకులు పెన్షన్ మొత్తాన్ని 15వేలు, 6వేల రూపాయలకు ఎవరూ అడగకపోయినా బూటకపు హామీలు ఇచ్చి, అధికారంలోకి రాగానే ఉన్న పెన్షన్లను తొలగించి దివ్యాంగుల కడుపు కొట్టడం ఎంతవరకు న్యాయమని, ఇదేనా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెబుతున్న సుపరిపాలన? అని సూటిగా ప్రశ్నించారు? కాళ్లు, చేతులు, కళ్ళు కోల్పోయి దయనీయమైన పరిస్థితుల్లో జీవిస్తున్న వికలాంగుల పొట్టకొట్టి, సూపర్ సిక్స్ అంటూ ఇతర వర్గాలకు సొమ్ములను ధారపోయడం ఎంతవరకు సమంజసమని, వికలాంగుల ఉసురు తగులుకొని ఇటువంటి ఫాసిస్టు ప్రభుత్వాలు పతనమయ్యే రోజులు మరెంతో దూరంలో లేవని, రీవెరిఫికేషన్ పేరుతో నిజమైన నడవలేని, చూపులేని, మాట, వినికిడి లేనివారు, చివరకు మానసిక వికలాంగుల పెన్షన్లు కూడా అవినీతి డాక్టర్ల కబంధహస్తాలతో, టార్గెట్ ప్రకారం తొలగించడం జరిగిందని, వెంటనే వీటన్నిటిని పునరుద్ధరించని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, వికలాంగుల సంఘ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం



ఆర్డీవో చిన్నయ్య దివ్యాంగుల వద్దకే వచ్చి వారినుంచి వినతిపత్రం స్వీకరించి, పెన్షన్లు కోల్పోయిన వారి పత్రాలను తీసుకుని ప్రభుత్వానికి పంపి, అర్హులైన వికలాంగులకు త్వరితగతిన పెన్షన్లు పునరుద్ధరించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్డీవో ఇచ్చిన హామీతో దివ్యాంగులు నిరసన దీక్షను విరమించారు.అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి, మున్సిపల్ కమిషనర్ రాములుకు వినతిపత్రం అందించి, మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన వికలాంగుల పెన్షన్లు పునరుద్ధరించాలని కోరారు .ఈకార్యక్రమంలో వికలాంగుల సంఘాల ఐక్యవేదిక కార్యవర్గ సభ్యులు శీలం సునీల్ కుమార్, రామకృష్ణ, చాగలేటి శివప్రసాద్ చాగలేటి ఉమాదేవి, రామసుబ్బయ్య రామాంజనేయులు, ఈశ్వరయ్య, రవి, అశ్వని, స్వర్ణలత, తులసి, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతుల పంపిణీ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక వై.ఎం.ఆర్ కాలనీలోని శ్రీ అరబిందో ఇంటిగ్రల్ పాఠశాల ఆవరణంలో మంగళవారం గణపతి సేవా సంఘం సౌజన్యంతో భూమాత గర్భజనిత పరమ పవిత్రమైన మట్టితో భక్తిశ్రద్ధలతో తయారు చేయించిన 1000 మట్టి గణపతి ప్రతిమలను వితరణ చేస్తున్నట్లు గణపతి సేవా సంఘం ప్రతినిధులు పర్యావరణ మిత్ర రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి ఐదో వార్డ్ కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి రామకృష్ణ జ్యువెలర్స్ అధినేత పాలగిరి రామకృష్ణారెడ్డి వ్యాపారి మాచిరెడ్డి రజనీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి.ఎస్పీ పూతి భావన, మునిసిపల్ కమిషనర్ సి రవిచంద్రారెడ్డి, డిప్యూటీ డిఇఒ జి.రాజగోపాల్ రెడ్డి, ఆర్టీసీ మేనేజర్ ఎం గిరిధర్ రెడ్డి, విశిష్ట అతిథులుగా వాణిజ్య సముదాయాల సమాఖ్య అధ్యక్షులు వంకదార వీరభద్రయ్య, రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు డాక్టర్ డి నాగదస్తగిరి రెడ్డి, రేనాటి సూర్యచంద్రుల సేవా సంఘం అధ్యక్షులు డాక్టర్ వైవీ స్వరూప్ కుమార్ రెడ్డి, ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ టిడి. వరుణ్ కుమార్, రిటైర్డ్ హెచ్ఎం అరబిందో ఇంటిగ్రల్ పాఠశాల కరస్పాండెంట్ కాశీ ప్రసాద్ రెడ్డిలు హాజరై 1000 మట్టి గణపతి ప్రతిమలను అందజేస్తారని వివరించారు. హిందూ బంధువులందరూ మట్టి గణపతి ప్రతిమను స్వీకరించి పూజించి సకల శుభాలు పొందాలని భావి తరాల మన వారసులకు ఆదర్శనీయంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం భావితరాలకు బాసటగా నిలుద్దాం అని తెలిపారు.

# అర్హులైన దివ్యాంగుల పింఛన్లు పునరుద్ధరించాలి

## కలెక్టర్ కు వికలాంగుల హక్కుల పోరాట సమితి విజ్ఞప్తి

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం కడప కలెక్టరేట్ నందు దివ్యాంగులు ధర్నా నిర్వహించారు.తొలగించిన అర్హులైన దివ్యాంగుల పింఛన్లు వెంటనే పునరుద్ధరించాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వి.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు క అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్ మాట్లాడుతూ కడప జిల్లాలో దాదాపుగా 7757 మందికి పింఛన్లు తొలగించడం జరిగిందని చెప్పారు.గత ప్రభుత్వంలో సదరం సర్టిఫికెట్లు డూప్లికేట్లని, వాటిని తొలగించామని కూటమి ప్రభుత్వం చెప్పడం జరిగిందన్నారు.కానీ అనేక మంది అర్హులను కూడా తొలగించడం బాధాకరమన్నారు.రూ.75 లు నుంచి పింఛన్ తీసుకునే వారికి కూడా పింఛన్లు తొలగించారని తెలిపారు.వీరిలో నిజమైన వికలాంగులు, మూగ, చెవిటి,మానసిక వికలాంగులు ఉన్నారని తెలిపారు.అనేక రకాలుగా 90 శాతం, 85 శాతం ,80 శాతం ఉన్నవారిని 60 శాతం, 50 శాతం,40 శాతం తగ్గించడం జరిగిందని వివరించారు. ఇది ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలు కావచ్చు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలు కావచ్చు అర్హులైన దివ్యాంగులకు రాకుండా చేస్తున్నారని ఆరోపించారు.దీంతో రాష్ట్రంలోని చాలా మంది వికలాంగులు బాధ పడుతున్నారని తెలిపారు కడప జిల్లా కలెక్టర్ తో మాట్లాడితే ఏమి ఇబ్బంది లేకుండా చేస్తామని చెప్పారని తెలిపారు. అలాగే ఉద్యోగం చేస్తున్న వికలాంగులు కూడా నిజమైన వారో కాదో వెరిఫికేషన్ చేయాలని డిమాండ్ చేశారు. నిజమైన వికలాంగులకు ఉద్యోగాలు ఇచ్చి డూప్లికేట్ లను ఉద్యోగాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.డాక్టర్లు నిక్కచ్చిగా వ్యవహరించాలని, అర్హులకు న్యాయం చేయాలని,అనర్హులను దూరంగా ఉంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీ సుబ్బారావు, జిల్లా అధ్యక్షుడు డి.మాతయ్య, నగర అధ్యక్షుడు బి.ప్రసాద్ మైదుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బాబయ్య , పొద్దుటూరు అబ్బుల్, కమలాపురం సుబ్బరాయుడు, జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, చిన్నబాబు, శైలజ గంగాధర్ ,రాము, నిర్మల, జమాల్ బీ, జయమ్మ, కుమార్ పాల్గొన్నారు.



# రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం కమిటీ ఎన్నిక



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** సోమవారం కడప పట్టణం నందు రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపాక వినోద్ కుమార్ ఆధ్వర్యంలో తలారి విజయ్ కుమార్ ను కడప జిల్లా యువజన ఉపాధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపాక వినోద్ కుమార్ మాట్లాడుతూ దళితులకు ఎలాంటి ప్రోత్సాహం గాని సబ్సిడీ లోన్ లు గానీ ఎటువంటివి లేవని కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆయన మండిపడ్డారు. ఎలక్షన్ ల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని ఆయన అన్నారు. ఎస్సీ ఎస్టీల వర్గాలకు ఆర్థిక అభివృద్ధి కోసం పని చేయాలని అన్నారు. కడప పట్టణంలో మున్సిపాలిటీ సరిగా పనిచేయలేదని అన్నారు. కడప పట్టణంలో ఎక్కడ చూసినా దళితవాడలో మురికి కాలువలు పరిశుభ్రత లేదని అన్నారు. గురుకుల పాఠశాలలో ఎక్కడ చూసినా మా దళిత బడుగు బలహీన కలిగిన వారే 70 శాతం, 80 శాతం, చదువుకుంటున్నారని అన్నారు. గురుకుల పాఠశాలలో సరైన వసతి లేదు ఈ విషయంపై డిసిఓ కి పలుమార్లు ఫిర్యాదు చేసిన డిసిఓ ద్వారా ఎలాంటి స్పందన లేదు అని ఆయన మండిపడ్డారు.

# ఫర్టిలైజర్ షాప్‌ను తనిఖీ చేసిన విజిలెన్స్ ఎస్పి శ్రీనివాసరావు

**యూరియా అధిక ధరలకు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తాం**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని దువ్వూరు గ్రామంలో పలు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు స్టాక్ రిజిస్టర్స్ యూరియా నిలువలను తనిఖీ చేసి ఎమ్మార్పీ కంటే అధిక రేట్లు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుకాణ దారులకు హెచ్చరించారు రైతులు తమ అవసరాలకు మించి యూరియాను తీసుకువెళ్లరాదని ప్రభుత్వం నుండి యూరియా సరఫరా అవుతుందని తెలియజేశారు. రైతులు యూరియా రాదు, లేదనే అపోహలను తొలగించుకోవాలన్నారు. రైతులు సమన్వయం పాటించి వారి పంటలకు తగ్గ యూరియా బస్తాలను తీసుకువెళ్లాలని ఎక్కువగా తీసుకువెళ్లి ఇంటిలో నిలువ చేసుకోరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సీఐ శివన్న, ఎడి కృష్ణమూర్తి, ఏవో అమర్నాథరెడ్డి, ఏఎస్ఐ నాగభూషణం సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రహ్మ కుమారీల రక్తదాన శిబిరానికి విశేష స్పందన



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** ప్రజాపిత బ్రహ్మా కుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం పూర్వ సంచాలక రాజయోగిని దాది ప్రకాశమణి పుణ్యతిథి (వర్ధంతి)విశ్వ బంధుత్వ దినోత్సవం సందర్భంగా, ఆంధ్ర-కర్ణాటక సబ్ జోన్ అదనపు ఇన్ - ఛార్జ్ సీనియర్ రాజయోగిని బికె గీత దీదీ ఆధ్వర్యంలో, కడప ఓం శాంతి నగర్ సేవా కేంద్రం, ఓం శాంతి భవనం నందు ఆదివారం, సోమవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది.ఎన్టీఆర్ ట్రస్ట్ వారి సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడింది. గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ లెక్చరర్ నాగరాజు అంకాల, హిందీ లెక్చరర్ రమేష్ యాదవ్ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ డి.పి.ఎం భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరు అయినారు. వారు "ఈ ఉచిత రక్తదాన శిబిరం బ్రహ్మా కుమారీలు నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని, ఇక్కడ మెడిటేషన్ చేయడం వల్ల చాలా ప్రశాంతంగా ఉందని తెలిపారు. భాస్కర్ రక్తదానం ప్రాముఖ్యతను వివరించారు. రక్తదాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయాలని తెలిపారు. ఆర్ట్స్ కాలేజీ విద్యార్థులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు.

# చిన్నపిల్లల హెల్ప్ లైన్ 1098

**- గ్రామాలలో అవగాహన కార్యక్రమం**

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి, సౌజన్య, కళావతి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం దువ్వూరు గ్రామం లోని కస్తూరి భా బాలిక విద్యాలయంలో సోమవారం 1098 చిల్డ్రన్ హెల్ప్ లైన్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో1098 అంటే ఏమిటి? ఇది పిల్లల కోసం ప్రత్యేకంగా ఉన్న ఉచిత అత్యవసర సేవ ఫోన్ నెంబర్ ఈ నెంబరు 24 గంటలు 365 రోజులు అందుబాటులో ఉటుంది. ఎక్కడ ఉన్న ఎలాంటి ఫోన్లలోనైనా ఉచితంగా కాల్ చేయవచ్చు. పిల్లల హక్కులు ఉల్లంఘించబడినప్పుడు లేదా ప్రమాదం ఎదురైనప్పుడు అంటే చైల్డ్ లేబర్, చైల్డ్ మ్యారేజ్ అనాధ, లేదా తల్లిదండ్రులు లేని పిల్లలు, చైల్డ్ అబ్యూస్ జరిగినప్పుడు పిల్లలకు ఆహారం ,ఆరోగ్యం ,విద్య అందని పరిస్థితిలో తప్పిపోయిన పిల్లలు ఇంట్లో, వర్క్ షాపుల్లో పిల్లల్ని పనిలో పెట్టినప్పుడు సమాచారం ఇవ్వవచ్చును .1098 అన్నది పిల్లల స్నేహిత నెంబర్ ఇది పోలీస్ నెంబర్ కాదు పిల్లల సమస్యలపై ఒకే పరిష్కారం-1098, బాల్య రక్షణలో మన అందరి బాధ్యత, బాల్యం పిల్లల భద్రత కోసం ఎప్పుడు అందుబాటులో-1098 ఉంటుంది. అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి ,సౌజన్య, కళావతి, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ ఎం.మల్లీశ్వరి, ఉపాధ్యాయునులు, జి ఎం ఎస్ కే.సుమలత, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్, శక్తి టీమ్‌ల నిఘాలో విద్యాసంస్థలు

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని కళాశాలలు, పాఠశాలల సమీపంలో ఆకతాయిల ఆటకట్టించేందుకు డ్రోన్ కెమెరాతో నిఘా పెడుతున్నట్లు మహిళా పి.ఎస్ డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 'శక్తి' టీమ్‌ల ఆధ్వర్యంలో నగరంలోని పలు కళాశాలలు, పాఠశాలల వద్ద బాలికలు, మహిళలకు భద్రతపై భరోసా కల్పిస్తూ అత్యాధునిక డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారిపై దృష్టి సారించారు. మహిళలు, బాలికలకు సురక్షితంగా ఉన్నామనే భావన కల్పిస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు. మహిళలను వేధించే ఆకతాయిలను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు వీలుగా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో మహిళా ఎస్.ఐ శాంతమ్మ, 'శక్తి' టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయక చవితి శాంతియుతంగా జరుపుకోవాలి

**మండపాలకు పర్మిషన్ తప్పనిసరి - మద్యం సేవనతో నిమజ్జనానికి నో ఎంట్రీ - వృద్ధులు చిన్నారుల రక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి - సిఐ రోషన్ -ఎస్సై పెద్ద ఓబన్న**

**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని వల్లూరు పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం వినాయక కమిటీల వారితో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె. రోషన్, ఎస్ఐ పెద్ద ఓబన్నలు మాట్లాడుతూ వినాయక చవితి పండుగను శాంతియుతంగా, కుల మత భేదాలు లేకుండా కలయికతో కలిసి మెలిసి జరుపుకోవాలని తెలిపారు, పండుగ సందర్భంలో మండపాల ఏర్పాటుకు ముందుగా పోలీసుల నుంచి అనుమతి తప్పనిసరి అన్నారు, మండపాల సమీపంలో అశ్లీల నృత్యాలు, అనుచిత ప్రవర్తనను సహించేది లేదని, అలాంటి వారి పై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు, రాత్రి 10:00 గంటల తర్వాత అన్ని నిషేధం, అలాగే నిమజ్జనం రోజు డ్రైవర్లు మద్యం సేవించి రాకూడదన్నారు, చిన్నపిల్లలను నిమజ్జన ప్రాంతాలకు తీసుకెళ్లకూడదని సూచించారు, నిమజ్జనానికి వెళ్లే రూట్‌ను ముందుగానే పోలీసులకు తెలియజేయాలని కోరారు, ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా పోలీసులకు తెలియజేస్తే, తగిన సహాయం అందిస్తామని మేము అందుబాటులోనే ఉంటామని తెలిపారు, వల్లూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల గ్రామ పెద్దలు, ప్రజలు సమావేశంలో పాల్గొన్నారు..





# వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

**మండపాల వద్ద తప్పనిసరిగా భద్రత ఏర్పాట్లు – ఏదైనా సంఘటనకు కమిటీ సభ్యులదే బాధ్యత**

**పీస్ కమిటీ సమావేశంలో – సిఐ షేక్ రోషన్, ఎస్సై విద్యాసాగర్ రావు**

**కమలాపురం మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పండుగను శాంతియుతంగా, చట్టబద్ధంగా, పర్యావరణహితంగా జరుపుకోవాలనికమలాపురం సిఐ షేక్ రోషన్, ఎస్సై విద్యాసాగర్ రావు తెలిపారు, కడప జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కమలాపురం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశం, మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన మతపరమైన, సామాజిక నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా సీఐ షేక్ రోషన్ మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అన్నారు, మండపాల ఏర్పాటుకు ఆన్లైన్ సింగిల్ విండో విధానంలోనే పర్మిషన్ పొందాలని, ఏ విధమైన నిబంధనల ఉల్లంఘనకు అవకాశం ఉండదన్నారు, మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లలో ఎటువంటి సమస్య తలెత్తినా దానికి పూర్తి బాధ్యత నిర్వాహకులదేనని హెచ్చరించారు, వినాయక మండపాల వద్ద 24 గంటల పాటు కమిటీ సభ్యులు అందుబాటులో ఉండాలని, సీసీ కెమెరాలు, ఫైర్ ఎక్విప్‌మెంట్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు తప్పనిసరిగా ఉండాలన్నారు, పోలీస్ శాఖతో నిరంతరం సమన్వయం కలిగి ఉండాలని చట్టవిరుద్ధ కార్యకలాపాలకు అవకాశం ఇవ్వకూడదని తెలిపారు, రోడ్లపై మండపాలు పెట్టకూడదు. ప్రైవేటు స్థలాల్లో మాత్రమే మండపాలు ఏర్పాటు చేయాలి ఆ స్థలానికి సంబంధించి భూమి యజమానుల నుంచి అనుమతి తప్పనిసరి చుట్టుపక్కల ప్రజలకు అసౌకర్యం కలగకుండా శాంతియుతంగా, సామరస్య వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలన్నారు, మతపరమైన లేదా రాజకీయ ఉద్రిక్తత ఉన్న ప్రాంతాల్లో మండపాల ఏర్పాటు ఉండదన్నారు, వినాయక ఉత్సవాల్లో డీజే సిస్టమ్,



మైకులు, డ్రమ్స్, బాణసంచా వాడకాన్ని పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో లౌడ్ స్పీకర్లు వినియోగించవద్దని సూచించారు, విద్యుత్ శాఖ అధికారులతో సమన్యం కలిగి ఉండాలన్నారు, వినాయక చవితి ప్రారంభం నుంచి నిమజ్జనం వరకు పోలీస్ శాఖకు సంపూర్ణ సహకారం అందించాలన్నారు, పండుగ సందర్భంగా వృథాగా ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాల్సిన అవసరం ఉందని, పర్యావరణాన్ని దెబ్బతీయకుండా పండుగ జరుపుకోవాలన్నారు, భక్తిశ్రద్ధలతో, శాంతి, సామరస్యంతో వినాయక చవితిని జరుపుకోవాలని తెలిపారు, ఈ సమావేశంలో ట్రైన్ ఎస్ఐ, సూర్యనారాయణ రెడ్డి, కమలాపురం మండలానికి చెందిన అన్ని మతాల గ్రామ పెద్దలు, సంఘ నాయకులు, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు..

## ఫిర్యాదులు పునరావృతం కాకుండా పరిష్కారం చూపాలి



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించే ఫిర్యాదులు పునరావృతం కాకుండా క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి శాశ్వత పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాల యంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలు మూలల నుండి వచ్చిన 120 మంది పిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదుల గురించి సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఫిర్యాదులన్నింటిపై తీసుకున్న పరిష్కార చర్యలు, పూర్తి వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి అందజేయాలని అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో మహిళా పి.ఎస్ డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి, డి.టీ.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో మహిళలకు కరువైన రక్షణ

**– మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** కూటమి పాలనలో మహిళలకు రక్షణ కరువైందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. సోమవారం ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత 15 నెలల కూటమి పాలనలో ఎమ్మెల్యే లు, మంత్రులు, కూటమి పార్టీల నాయకులు మహిళలను అసభ్యంగా దూషించడం, మహిళలపై అత్యాచారాలు, దాడులు అధికమయ్యాయని దుయ్య బట్టారు. జూనియర్ ఎన్టీఆర్ తల్లి పట్ల అనంతపురం ఎమ్మెల్యే మాట్లాడిన తీరు ఆక్షేపణీయమన్నారు. ఇతనిపై చంద్రబాబు చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఒక ఈ అనంతపురం ఎమ్మెల్యే నే కాకుండా రాష్ట్రంలో ఇంకా చాలామంది కూటమి నాయకులు మహిళల పట్ల ఇదే తీరును ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. తక్షణమే అనంతపురం ఎమ్మెల్యే జూనియర్ ఎన్టీఆర్ తల్లికి క్షమాపణ చెప్పాలని, ప్రభుత్వం అతనిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా పోలీసులను కించపరిచేలా వ్యాఖ్యానించిన స్పీకర్ అయ్యన పాత్రుడు కూడా పోలీసులకు వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. ఇప్పటికైనా గతంలో ఎన్నికలకు ముందు చంద్రబాబు మహిళలపై దాడులు జరిగితే కఠినంగా వ్యవహరిస్తామని తెలిపిన మాట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.

## సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి

**జడ్పీటిసి మారెడ్డి లత చేతుల మీదుగా చెక్కులు పంపిణీ**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పేదల ఆపదలో అండగా సీఎం సహాయ నిధి నిలుస్తోందని పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి అన్నారు. పులి వెందులలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధి దారులకు రూ. 1,086000/- (కోటి ఎనభై ఆరు వేల రూపాయలు) విలువైన చెక్కులు జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. పులి వెందుల నియోజకవర్గానికి చెందిన 212 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందారని, వైద్య సహాయానికి సీఎం చంద్రబాబు అందించిన నిధులు సకాలంలో చేరేలా కృషి చేసిన బిటెక్ రవికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలి పారు. ఈ సందర్భంగా మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ "వైద్యం కోసం ఇబ్బ oదులు పడుతున్న పేదలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోంది. ఈ నిధులు పార్టీలకు అతీతంగా, కేవలం అర్హత ఉన్నవారికి మాత్రమే అందించ బడుతున్నాయి. అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పులివెందుల అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేయండి

**జిల్లా కలెక్టర్ కలిసిన బీటెక్ రవి జడ్పీటిసి మారెడ్డి లత**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ని సోమవారం పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) , పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు . ముందుగా జిల్లా కలెక్టర్కు పూల బొకే అందించారు. అనంతరం పులివెందుల నియోజకవర్గంకు సంబంధించిన పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వాటికి సంబంధించిన విషయాలను చర్చిస్తూ వారికి వివరించారు. పులివెందుల ప్రజలకు త్రాగునీటి సౌకర్యం, గృహ నిర్మా ణాలు నివాస అవసరాల నెరవేర్పు, రహదారుల అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, తదితర అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్లారు అనంతరం జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రజల అవసరాలు తీర్చేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని కలెక్టర్ బీటెక్ రవికి జడ్పిటిసి మారేడిలతాకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన విజిలన్స్ అధికారులు

**బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప**

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్, గోపవరం మండల పరిధిలోని ఎరువుల దుకనాలను అక్మికంగా తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు బద్వేల్ సిఐ లింగప్ప ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా షాప్ లో ధరల పట్టిక బోర్డును మరియు ఎరువుల దుకాణంలో రైతులకు విక్రయించే ఎరువులకు సంబంధించి స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. అనంతరం ఎరువుల దుకాణంలో ఉన్న స్టాక్ ను పరిశీలన చేశారు, ప్రతి దుకాణ యజమానులకు ఇపుడే హెచ్చరిస్తున్నాం ఎవరైనా ప్రభుత్వంనిర్ణంచిన ధరలకే రైతులకు ఎరువులు వ్యతిరేక రైతులకు సంబంధించిన ముడి సరుకులు విక్రయించాలని అలా కాకుండా రైతుల దగ్గర నిర్ణీత ధరల కంటే ఒక్క రూపాయి ఎక్కువ ధరలకు అమ్మినట్లు ఫిర్యాదులు వస్తే మీ దుకాహణాలు సీజ్ చేయబడుతుంది అని వారు హెచ్చరించారు, యూరియా కొరత ఎందుకు వస్తుందో మీ ద్వారానే తెలుసుకంటా, ఇప్పటి నుండి ప్రతి రోజు తనికీలు కచ్చితంగా జరుగుతుంటాయి గుర్తు పెట్టుకొని జాగ్రత్తగా వ్యాపారాలు చేసుకోవాలి



లేదంటే షాప్ లు మూసుకోవాలి ఇంత తప్పితే ఇంక ఏమి చెప్పలేం అని హెచ్చరిక చేసారు ఈ కార్యక్రమం లొ సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటసుబ్బయ్య, మండల వ్యవసాయ అధికారి విజయరావు, బద్వేల్ మండల వ్యవసాయ అధికారి అరుణ, వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఆంధ్ర ప్రగతి రైతు సేవా సహకార సంఘం ప్రమాణ స్వీకారం



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రగతి రైతు సేవా సహకారం సంఘం చైర్మన్ టి కృష్ణారెడ్డి, డైరెక్టర్లు ఆకుల గోపీనాథ్, పల్లెకు లక్ష్మీదేవి లు సోమ వారం పాత కడపలో నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర పొలిటి బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గాడి మాధవి మాట్లాడుతూ ప్రమాణ స్వీకారం చేసిన నూతన పాలకవర్గ రైతుల సంక్షేమానికి మరింత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొ రేటర్ సుబ్బారెడ్డి, రైతు సంఘం సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి ఎస్ఎఫ్ఐ



కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని సోమవారం ఎస్ఎఫ్ఐ కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటిరెడ్డి సర్కిల్ వద్ద నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ గారికి వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎద్దు రాహుల్ వీరపోగు రవి.విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈరోజు ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం గా జరిగింది. ప్రధానంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి ఇప్పటికే 14 నెలలు గడుస్తున్న కనీసం విద్యార్థులకు ఇచ్చినటు వంటి హామీలు కానీ విద్యారంగ సమస్యల పరిష్కారం చట్టం కానీ ఏది కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం సిగ్గుచేటని విద్యారంగంపై కూటమి ప్రభుత్వం చూపిస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు వంటి తీరును ఎస్ఎఫ్ఐ ఖండిస్తుందన్నారు. అలాగే అధికారంలోకి రాకముందు ఇచ్చినటువంటి హామీలు ఏమి కూడా అమలు చేయలేదు ఇందులో భాగంగా జీ.వో నెంబర్ 77 ను వెంటనే రద్దు చేయాలని మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 3000 రూపాయలకు పెంచి మెరుగైనటువంటి వసతులు అందించాల్సిందిగా కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ మొండి వైఖరిని వీడి విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలన్నిటినీ పరిష్కరించే దిశగా పనిచేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## మోడల్ ప్రైమరీ స్కూల్‌కు మైక్ సెట్ వితరణ

### సేవా దృక్పథం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి. పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి



సింహాద్రిపురం మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గం లోని సింహాద్రిపురం మండలం సింహాద్రిపురం గ్రామంలో ఉన్న మోడల్ ప్రైమరీ స్కూల్ కి రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి, జి రామాంజనేయులు రెడ్డి శ్రీ సాయి ఎంటర్ప్రైజెస్ వారు విద్యార్థుల సౌకర్యార్థం మైక్ సెట్ ను పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలకు వితరణ అందించడం జరిగింది . ఈ సందర్భంగా పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సేవా దృక్పథం అనేది ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని అప్పుడే జీవితానికి అర్థం ఉంటుందని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం మైక్ సెట్ ను వితరణ గా అందించిన రామాంజనేయరెడ్డికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ సుబ్బారెడ్డి ఉపాధ్యాయులు అశ్వర్థరెడ్డి, రాజేశ్వరి,యాస్మిన్, లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులుమరియు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో ముగిసిన భాగవత సప్తాహం



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల గీతా మందిరంలో వారం రోజులుగా నిర్వ హిస్తున్న భాగవత సప్తాహం సోమ వారం విజయ వంతం గా ముగిసింది.శ్రీ మదాంధ్ర భాగవతం నుండి 7 ప్రధాన ఘట్టాలతో కూడిన ప్రవచనములు పండిత లచే ప్రతి రోజు 5 గం నుంచి 6.30 వరకు నిర్వ హించారు. ఈ కార్య క్రమం లో రిటైర్డ్ అధ్యాపకులు శ్రీ చంద్ర శేకర్ రెడ్డిచేమహారాజు చరిత్ర పైప్రవచనం చే సారు. ఈ కార్యక్ర మాన్ని శ్రీమద్ భగవత్ గీతా ధర్మ ప్రచార సమితి వారిచే ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. కార్యక్రమం లో గీత ధర్మ ప్రచార సమితి సభ్యులు పండితులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిశేషు పై దాడి.. కారు అద్దాల ధ్వంసం

### వైకాపా పార్టీకి ప్రచారం చేశానని తనపై దాడి - పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆదిశేషు

పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణానికి చెందిన యూట్యూబర్ ఆదిశేషు పై తెలుగుదేశం నాయకులు దాడి కి పాల్పడి కారు అద్దాలను ధ్వంసం చేసినట్లు ఆదిశేషు ఆరోపించారు. స్థానిక కెనరా బ్యాంక్ సమీపంలో ఎలక్ట్రికల్ షాప్ వద్ద ఉన్న ఆదిశేషు పై పులివెందుల మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన విశ్వనాథరెడ్డి అనే వ్యక్తి రాడ్లతో దాడి చేయగా ఆదిశేషు కు చేతికి గాయాలయ్యాయి. తప్పించుకొని పోతున్న ఆదిశేషు వాహనం కారు అద్దాలను ధ్వంసం చేశారు. ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆదిశేషు తెలిపారు.వైకాపా పార్టీకి ప్రచారం చేశానని అక్కస్సుతో తనపై దాడి,మొన్న జరిగిన జెడ్పిటిసి ఎన్నికలలో వైకాపా పార్టీ తరపున ప్రచారం చేశానని అక్కస్సుతో తనపై తుమ్మలపల్లి గ్రామానికి చెందిన విశ్వనాథరెడ్డి అనే వ్యక్తి రాడ్లతో దాడి చేశారని ఆదిశేషు మీడియా ముందు వాపోయారు. తాను తన మిత్రుడు అర్జున్ రెడ్డిని కలవడానికి వెళ్లగా అక్కడే ఉన్న తెలుగుదేశం పార్టీకి చెందిన విశ్వనాథరెడ్డి తనను కులం పేరుతో దూషిస్తూ, వైకాపా పార్టీకి మద్దతు పలుకుతావా అంటూ తనపై దాడికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ప్రాణభయంతో తప్పించుకొని



వాహనంలో పారిపోతుండగా తన వాహనం అద్దాలను రాడ్లతో ధ్వంసం చేశారని ఆదిశేషు తెలిపారు. తనపై దాడి చేసిన విశ్వనాథరెడ్డి పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆయన పోలీస్ అధికారులను వేడుకున్నారు.

## 29 న 'సమీచీనం' పుస్తక పరిచయ సభ



కడప టౌన్, మేజర్‌న్యూస్ : ఎస్.కే.ఆర్ అండ్ ఎస్.కే. ఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేమల సలీం భాష కవిత్వీకరించిన ' సమీచీనం' పుస్తక పరిచయ కార్యక్రమాన్ని తెలుగు భాషా దినోత్సవ సంద ర్భంగా వైయస్సార్ కడప జిల్లా రచయితల సం ఘం ఆధ్వర్యంలో ఆగస్టు 29వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటలకు కడప ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప ప్రభుత్వ పురుషులకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ , పుస్తక పరిచయం చేసేటందుకు ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య,విశిష్ట అతిథిగా 'కవయిత్రి' జి యల్ లావణ్య , ఆత్మీయ అతిథిగా వల్లూరు జిల్లా పరిషత్ హై స్కూల్ తెలుగు ఉపా ధ్యాయులు డాక్టర్ జి వి సాయిప్రసాద్, గౌరవ అతిథిగా ప్రముఖ కవి వైయ స్సార్ కడప జిల్లా రచయితల సంఘం గౌరవ సలహాదారులు ఎన్ఏ సత్తార్ ఫైజి, ప్రత్యేక అతిథిగా అనంతపూర్ ప్రభుత్వ పురుషుల కళాశాల జువాలజీ అధ్యాపకులు జి ఎల్ ఎన్ ప్రసాద్ విచ్చేయనున్నారని, ఎస్ కే ఆర్ ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ ఎం వి నాగ సుధారాణి సమన్వయకర్తగా వ్యవహరిస్తారని అన్నారు. కార్య క్రమానికి ముందుగా తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా గిడుగు రామమూర్తిపం తులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తారని తెలియజేశారు.

## కడుపునొప్పి భరించలేక మహిళ ఆత్మహత్య



పులివెందుల మేజర్‌న్యూస్ : కడుపునొప్పి తాళలేక సురేఖ (34)అనే మహిళ చీరతో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పులివెందులలో చోటుచేసుకుంది. బంధువుల కథనం మేరకు సింహాద్రి పురానికి చెందిన సురేఖ కు 17 సంవత్సరాల క్రితం తొండూరు కు చెందిన చిన్న బ్రహ్మంతో వివాహమైంది. అయితే వారు పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీలో నివసిస్తున్నారు. చిన్నబ్రహ్మం యురేనియం కర్మాగారంలో పనిచేస్తు న్నాడు. సురేఖ గత కొన్ని సంవత్సరాలుగా విపరీతమైన కడుపు నొప్పితో బాధపడుతూ ఉండేది. ఆదివారం రాత్రి తన భర్తతో కలిసి భోజనం చేసి పడుకున్న అనంతరం కడుపు నొప్పి తీవ్రంగా రావడంతో జీవితం పై విరక్తి చెంది సురేఖ ఇంటిలోని ఫ్యానుకు చీరతో ఉరేసుకొని మృతి చెందింది. అర్ధ రాత్రి మెలుకువ వచ్చిన చిన్నబ్రహ్మం ఫ్యానుకు వేలాడుతున్న సురేఖను చూసి క్రిందికి దించి బంధువులకు సమాచారం అందించి సురేఖను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సురేఖను పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. ఈ సంఘటనపై సురేఖ తల్లి లింగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ మల్లారెడ్డి తెలిపారు.

## కే యస్ ఆర్ యం లో "ఎలక్ట్రిక్ వెహికిల్స్‌లో తాజా పరిణామాలు" పై శిక్షణా కార్యక్రమం

చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ : కడప జిల్లా,చింతకొమ్మదిన్నె మండలంలోని కె ఎస్ ఆర్ ఎం ఇంజినీరింగ్ కాలేజ్ లో, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ యొక్క అటల్ అకాడమీ ఆధ్వర్యంలో "రీసెంట్ డెవలప్మెంట్ ఇన్ ఎలక్ట్రిక్ వెహికల్స్ " అనే అంశంపై ఆగస్టు 25 నుండి 30 వరకు వారం రోజుల పాటు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కొనసాగనుంది.ఈ శిక్షణలో ఐఐటి, ఎన్ఐటి లెక్చరర్లు, పరిశోధకులు, మరియు పరిశ్రమ నిపుణులు కలిసి, విద్యార్థులు మరియు అధ్యాపకులకి ఎలక్ట్రిక్ వెహికిల్స్ లో జరుగుతున్న తాజా సాంకేతిక పరిణామాలను పరిచయం చేస్తున్నారు.ప్రధాన అతిథిగా హాజరైన మోహన్ వేల్, టెక్నికల్ అడ్వైసర్ ఈ. వి.నెక్సిస్ ప్రైవేట్ లిమిటెడ్, చెన్నై, మాట్లాడుతూ బ్యాటరీ టెక్నాలజీ, పవర్ ఎలక్ట్రానిక్స్, వాహన నియంత్రణ వ్యవస్థలు, చార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, భద్రతా ప్రమాణాలు, మరియు తయారీ ప్రక్రియల గురించి ప్రగాఢంగా విశ్లేషించారు.కె ఎస్ ఆర్ ఎం కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ.ఎన్. ప్రసాద్ మాట్లాడుతూ, సిద్ధాంతం మరియు ప్రాక్టికల్ అవగాహన మధ్య ఉండే అంతరాన్ని పూరించడానికి ల్యాబ్ ప్రాక్టీసులు మరియు కేస్ స్టడీలు ముఖ్యమైనవని పేర్కొన్నారు.కార్యక్రమ ప్రధాన సమన్వయకర్త మాట్లాడుతూ "ఈ ఎఫ్‌డిపి ఉద్దేశం అధ్యాపకులకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడమే కాకుండా, విద్యార్థుల ప్రాజెక్టులు మరియు స్టార్టప్ అభిరుచికి మార్గనిర్దేశనం చేయడం" అని వివరించారు.కె ఎస్ ఆర్ ఎం మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ,




బ్యాటరీల తేడాలు, వాటి ప్రయోజనాలు, ఖర్చు, భద్రత, మరియు బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ లో జరుగుతున్న అభివృద్ధులను వివరించారు.ఈ కార్యక్రమానికి కన్వీనర్ మరియు మెకానికల్ విభాగాధిపతి సురేష్ కుమార్ మాట్లాడుతూ చార్జింగ్ పరిణామాలు,సాఫ్ట్‌వేర్ డిఫైండ్ వెహికిల్స్,భద్రతా ప్రమాణాలు,ల్యాబ్ శిక్షణ,విద్యా ప్రణాళికలో కొత్త సిలబస్ రూపకల్పన, విద్యార్థుల ప్రాజెక్టులకు ఉపకరించే సెషన్లు పై అంశాలపై విశ్లేషణ జరుపుతామని తెలిపారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి కాలేజ్ కరస్పాండెంట్ కందుల రాజేశ్వరీ , మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి , ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ.ఎన్. ప్రసాద్, కన్వీనర్లు డాక్టర్ ఎం.వి. నారాయణ, డాక్టర్ డీ. రవికాంత్, కోఆర్డినేటర్ డాక్టర్ టీ.సీ. పాములేటీ, మరియు పలువురు పరిశ్రమ నిపుణులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమిత్ షా ఆరోపణలు 'స్వతంత్ర న్యాయవ్యవస్థకు బెదిరింపు'

## 18 మంది మాజీ జడ్జిల తీవ్ర అభ్యంతర




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఇటీవల కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఇండియా బ్లాక్ ఉపరాష్ట్రపతి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ జడ్జి, జస్టిస్ బి .సుదర్శన్ రెడ్డి నీ ఉద్దేశిస్తూ గతంలో ఆయన ఇచ్చిన సల్వా జుడుం తీర్పు ద్వారా నక్సలిజాన్ని పెంచి పోషించారని చేసిన వ్యాఖ్యలపై 18 మంది సుప్రీంకోర్టు, హైకోర్టు మాజీ జడ్జీలు లిఖితపూర్వకంగా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ తెలిపారు. కడపలోని తన కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఇటీవల చేసిన ఈ ఆరోపణలు భారత స్వతంత్ర న్యాయవ్యవస్థను బెదిరింపుగా ఉన్నాయని తమ భావిస్తున్నట్లు వారు పేర్కొన్నా రన్నారు.దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన, గౌరవప్రదమైన భారత ఉపరాష్ట్రపతి ఇండియా బ్లాక్ అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి గతంలో ఇచ్చిన సల్వా జుడుం తీర్పు పట్ల కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు భారత స్వతంత్ర న్యాయ వ్యవస్థనుఅ ప్రతిష్టపాలు చేయడమేనని వారు అభిప్రాయపడ్డారని వివరించారు. కనీసం న్యాయవ్యవస్థను కూడా మంత్రి పరిగణలోకి తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశా రన్నారు. సుప్రీం కోర్టు తీర్పును పక్కదోవ పట్టించే విధంగా అమీషా మాట్లా డినట్లు వారు వివరించా రన్నారు. అత్యంత బాధ్యతాయుతమైన రాజ్యా ంగ పదవిలో ఉన్న కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఈ విధంగా మాజీ జడ్జి బి సుదర్శన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నట్లు వారు తెలిపా రన్నారు. ఇప్పటికైనా హెూంమంత్రి అమిత్ షా తన బాధ్యతను తెలుసు కొని మసలుకోవాలని వారు హితవు పలికారని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యేను సన్మానించిన బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్ల బోయిన గంగాధర్ యాదవ్



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా తన నియామకానికి సహకరించిన మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డిని వారి స్వగృహంలో కలిసి ఘనంగా సత్కరించిన నల్ల బోయిన గంగాధర్ యాదవ్, ప్రొద్దుటూరు పట్టణంలోని రఘురామిరెడ్డి స్వగృహంలో కలిసి ఘనంగా సన్మానించిన రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గంగాధర్ యాదవ్, ఈ సందర్భంగా గంగాధర్ యాదవ్ మాట్లాడుతూ తనను బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి సాయి శక్తుల కృషిచేసి నాయకులకు కృతజ్ఞతలు ఏం చేస్తున్నానని అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపితం అవ్వడానికి తన వంతు కృషి చేస్తానని గంగాధర్ యాదవ్ వెల్లడించారు..ఈ కార్యక్రమంలో మనే రాంపల్లి వైసీపీ నాయకులు మైదుకూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోట రామ మునిరెడ్డి, రామణబోయిన రమేష్ యాదవ్,చిట్టి బోయిన రాముడు,చిట్టిబోయిన మల్లికార్జున, ఇరగంరెడ్డి రంగారెడ్డి, చిట్టిబోయిన గోపాల్ యాదవ్, చిట్టిబోయిన నరసింహులు, చిట్టిబోయిన బాలయ్య యాదవ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనాలకు పటిష్ట ఏర్పాట్లు

### ఇంచార్జి తహశీల్దార్ గంగయ్య



**రాజుపాళెం, మేజర్‌న్యూస్ :** వినాయకుని మండపాలు ఊరేగింపు నిమజ్జనాలు సజావుగా జరిగేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు రాజుపాళెం ఇంచార్జి తహశీల్దార్ గంగయ్య తెలిపారు సోమవారం సాయంత్రం తాహశీల్దార్ కార్యాలయంలో పోలీస్ ఫైర్ మెడికల్ విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు వినాయక విగ్రహాల ప్రతిష్టాపన ఉత్సవాల నిర్వహణ నిమజ్జనం కార్యక్రమాలపై తీసుకోవాల్సిన విధులు బాధ్యతలను వివరించారు నిమజ్జనం రోజున ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు వివిధ గ్రామాలు ప్రాంతాల నుంచి వచ్చే వినాయక విగ్రహాలనుపుణ్యక్షేత్రమైనవెల్లాల టంగుటూరు వెలవలి గ్రామాల సమీపంలో ఉన్న కుందూనది వంతెనలపై నుంచి నిమజ్జనాలు చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు అక్కడ ఏర్పాటుచేసిన టీం అధికారులు పర్యవేక్షణలో నిమజ్జనాలు జరగాలన్నారు ఎక్కడ ఎలాంటి అపశృతి లేకుండా నిమజ్జనాలకు పూర్తి సహకారం అందించాలన్నారు ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ మనోహర్ రెడ్డి ఎస్ఐ వెంకటరమణ ఈవో పి ఆర్ డి షాకీర్ అలీ ఖాన్ విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ ఆర్ ఐ హుస్సేన్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ మస్తాన్ వల్లి మెడికల్ ఫైర్ గ్రామ రెవెన్యూ అధికారులు పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యసభ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు ఆర్యవైశ్యసభ నూతన అధ్యక్షులుగా బల్లాని చెన్నకేశవ ప్రసాద్ సోమవారం మైదుకూరు పట్టణము నంద్యాల రోడ్డులోని అమ్మవారి శాలలో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు.. అధ్యక్షుడు బల్లాని చెన్నకేశవ ప్రసాద్ , ప్రధాన కార్యదర్శి కోటా అశోక్ కుమార్, కోశాధికారి దరిశ శ్రీనివాసులుతో పాటు నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. ప్రమాణ స్వీకార అనంతరము చెన్నకేశవ ప్రసాద్ మాట్లాడుతూ రాజకీయాలకు తావు లేకుండా ఆర్య వైశు ్యలకి సేవలు అందిస్తానని మా కొత్త కమిటీ అందరికి అందుబాటులో ఉంటుందని,ఆర్య వైశ్యుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత అధ్యక్షులు సూరిశెట్టి ప్రసాద్ గుప్తా,, తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## మా డబ్బులు ఇప్పించండి

### ఆర్ పి హైమావతిపై డ్వాక్రా సంఘాలు ధ్వజం



**కమలాపురం మేజర్‌న్యూస్ :** శ్రీనిధి పొదుపు డబ్బులు మా గ్రూపు సభ్యులకు ఇప్పించకుండా గ్రూపు సభ్యుల దగ్గర నుంచి డబ్బులు వస్తువులు చేస్తున్న ఆర్ పి హైమావతిపై చర్యలు తీసుకొని మా డబ్బులు మాకు ఇప్పించాలని నగర పంచాయతీ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించిన డ్వాక్రా మహిళలు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని వీవీ3 యానిమేటర్ ప్రస్తుత అర్పీ హైమావతి గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తోంది అప్పటినుండి లోన్లు ఇవ్వడానికి స్త్రీనిధి మరికొన్ని కార్యక్రమాల్లో గ్రూపు సభ్యల నుండి డబ్బులు వసూలు చేస్తూ ధనార్జనకు అలవాటు పడిందని తమ పై అధికారులకు డబ్బులు ఇస్తే కానీ పనులు జరగవని సభ్యలతో డబ్బులు వసూలు చేస్తున్నారని డబ్బులు కట్టినా వాటిని పుస్తకాల్లో నమోదు చేయాలన్నా కొత్త లోన్లు ఇప్పించాలన్నా గ్రూపు సభ్యలను మార్చాలన్నా డబ్బులు వసూలు చేస్తున్నారని ఇంతకాలం గ్రూపు సభ్యులు బయటికి చెప్పుకోలేదని ఇప్పుడు తారాస్థాయికి చేరుకోవడంతో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా తమకు న్యాయం జరగక పోవడంతో మీడియా ముందుకు రావాల్సి వచ్చిందని పలువురు డ్వాక్రా గ్రూపు సభ్యులు తెలిపారు. తమ వద్ద అక్రమంగా వసూలు చేసిన డబ్బులు తమకు ఇప్పించి విచారణ జరిపి ఉన్నతాధికారులు ఆర్పీ హైమావతితో పాటు అక్రమాలకు పాల్పడిన మెప్మా అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని నగర పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన చేసి అధికారులు తమకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. అక్కడే ఉన్న మెప్మా కోఆర్డినేటర్ లావణ్యను మీకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని నిలదీశారు. మీరు మొదటి నుండి సమాచారం కావలని అడిగితే గతం గతః అని ఎందుకు సమాధానం చెప్పారని గతంలోని డబ్బులు ఎక్కడకు వెళ్ళాయని ప్రశ్నించారు దీంతో మెప్మా కోఆర్డినేటర్ లావణ్య మాట్లాడుతూ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే ఉన్నతాధికారులకు తెలియజేస్తానని గతంలో కూడా లావణ్యపై కమలాపురంలోని కొన్ని డ్వాక్రా సంఘాల్లో సభ్యులు లీడర్ల వద్ద డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఈవిషయమై సమగ్ర విచారణ జరిపి భాధ్యలపై చర్యలు తీసుకొని గ్రూపు సభ్యులకు న్యాయం చేసి అవకతవకతలకు పాల్పడిన వారిపై చర్యలు తీసికొని గ్రూపు సభ్యులకు వారి సొమ్ము వారికి ఇప్పించి న్యాయం చేయాలని కోరారు..

## అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల నియామక ప్రక్రియలో భాగంగా, ధ్రువీకరణ పత్రాల పరిశీలన కార్యక్రమాన్ని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు పరిశీలించారు, మొత్తం 352 మంది అభ్యర్థులకు గాను 190 మంది సివిల్, ఎ.పి.ఎస్.పి అభ్యతార్థులు హాజరయ్యారు. (సివిల్ -143, ఏపీ ఎస్పీ-47) అభ్యర్థుల విద్యార్హత, కుల ధ్రువీకరణ పత్రం, స్థానికత సర్టిఫికేట్, స్పెషల్ కేటగిరి సర్టిఫికేట్ మరియు ఇతర పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు,జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా, నిర్వహిస్తు న్నామన్నారు. ప్రతి అభ్యర్థి సమర్పించిన పత్రాలను కుణ్ణంగా పరిశీలించటం జరిగిందని, సరైన ధ్రువీకరణ పత్రాలు ఉన్న అభ్యర్థులకే ఉద్యోగం వస్తుందని, ఎవరైనా తప్పుడు పత్రాలు ఉన్నట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, పత్రాల పరిశీలన అనంతరం, అర్హత ఉన్న అభ్యర్థులను తదుపరి నియామక దశకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (ఎ.ఆర్) బి.రమణయ్య గారు, ఎ.ఆర్ డి.ఎస్.పి కె.శ్రీనివాసరావు, ఆర్.ఐలు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

### అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు:సీఐ కృష్ణారెడ్డి



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ పందిళ్ళు, మండపాలు ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసు శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలని సీఐ కృష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాలు పెట్టుకోవడానికి, మండపాల అనుమతుల కోసం ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. మండపాల దగ్గర, ఊరేగింపు సమయంలో ఎలాంటి అశ్లీల నృత్యాలు చేయరాదని చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాత్రి 10 గంటలు దాటిన తరువాత ఎలాంటి డీజేలు,మైకులు పెద్దపెద్ద సౌండ్‌లతో పెట్టరాదని. కులమతాలకతీతంగా వినాయక చవితి పండుగను జరుపుకోవాలని తెలిపారు.అలాగే వినాయక నిమజ్జనం రోజు విగ్రహాలను తీసుకోనిపోయే వాహన డ్రైవర్లు ఎట్టి పరిస్థితిల్లో మద్యం సేవించి వాహనాలు నడపరాదని, చిన్నపిల్లలను నిమజ్జనం వద్దకు తీసుకువెళ్లరాదని,నిమజ్జనం చేసేవారు ముందుగా వారి రూట్ మ్యాప్ ను పోలీసులకు తప్పనిసరిగా తెలిపాలన్నారు. వినాయక ఉత్సవాలను శాంతి యుతంగా ఎటువంటి అల్లర్లు,ఘర్షణలకు తావు లేకుండా నిర్వహించు కోవడానికి పోలీసుశాఖకు ప్రజలందరూ సహకరించాలని,ఉత్సవాలను సాఫీగా నిర్వహించేందుకు పోలీసుశాఖ ఆంక్షలను,సూచనలను పాటించాలని కోరారు.మనం చేసే పండుగ మంచి కోసమై ఉండాలి కానీ చెడు కార్యక్రమాలకు గొడవలకు దారి తీయకూడదని ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా తమకు సమాచారం ఇస్తే తాము పరిష్కరించడానికి తమ సిబ్బందితో అన్ని విధాల సహకరిస్తామన్నారు. ఎవరైనా అల్లర్లు గొడవలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పండుగ సందర్భంగా నిమజ్జం ఏర్పాట్లను పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు కలసపాడు ఎస్ఐ ఎల్ తిమోతి సోమవారం సాయంత్రం కలసపాడు సగిలేరు ను పరిశీలించారు ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు మాట్లాడుతూ నిమజ్జనం రోజు చిన్నపిల్లలు దూరంగా ఉంచాలని నిమజ్జనం రోజు వినాయకుని బొమ్మ వెంబడి 5 మందికి తప్ప ఎక్కువగా వాహనాలలో ఉండరాదు సాయంత్రం 5 గంటల లోపల నిమజ్జనం పూర్తి చేసుకోవాలని తెలియజేశారు అదేవిధంగా గ్రామాలలో పండుగను శాంతియుత వాతావరణంలో నెలకొల్పు కోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కలసపాడు ఎస్ ఐ ఎల్ తిమోతి హెడ్ కానిస్టేబుల్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీని వీడి టిడిపిలోకి 50 కుటుంబాలు చేరిక

**కుంభగిరిలో నియంత పాలనకు చరమగీతం పాడండి - మాటలు కాదు అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తాం**

**అండగా నిలబడి టిడిపి జెండా ఎగరేయండి - - బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి - - కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**





అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలం కుంభగిరి గ్రామ పంచాయతీ ఎస్ వెంకటాపురం కాలనీలో సోమవారం అట్లూరు మండల టిడిపి యువనాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి , కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి సమక్షంలో కుంభగిరి ఎంపీటీసీ చిన్న గంగయ్య, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ పాలకొండు రాధాకృష్ణారెడ్డి, అయ్యవార్ రెడ్డి తిరుపాల్రెడ్డి, కృష్ణ, రామకృష్ణారెడ్డి,శంకర్ చెన్నరాయుడు, సుబ్బరాయుడు, నరసయ్య, రాజు జయన్న, లతో పాటుగా 50 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి టిడిపిలో చేరాయి ఈ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి వారందరికీ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా రితీష్ రెడ్డి మాట్లాడుతూ కుంభగిరి పంచాయతీలో ఒక నియంత పాలన సాగుతోందని దానికి చరమగీతం పాడాలని ఎన్నో ఏళ్ల నుండి వైసీపీ పార్టీని మీరందరూ గెలిపిస్తున్నారని ఏనాడైనా మీ బాగోగులు పట్టించుకున్నాడా అని ప్రశ్నించారు ప్రజలే నాయకుని దగ్గరికి రావాలని వైసిపి నాయకుడు కోరుకుండే ఒక నాయకుడు ఒకవైపు ప్రజల తోనే మమేకమై వారికి దగ్గర వారి సమస్యలను తెలుసుకుంటూ ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ గ్రామంలో నేనున్నానంటూ మీ దగ్గరకు వస్తున్న పాలకొండు రాజశేఖర్ రెడ్డి మరోవైపు ఉన్నారని ఎన్నో ఏళ్ల నుండి సమస్యలు మగ్గిపోతుంటే తక్షణమే స్పందించి ఎప్పటికప్పుడు అమలు చేస్తున్న రాజశేఖర్ రెడ్డి కి మీరందరూ అండగా ఉండాలని కోరారు అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తామని మేము వైసీపీ వారి మాదిరిగా మాటలు చెప్పే పార్టీ కాదని అభివృద్ధి సంక్షేమానికి మారుపేరుగా ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులం గా మీ ముందుకు వచ్చి ఏది చెప్తామో అది అమలు చేసి తీరుతామని అన్నారు డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి ఒకే నాయకునికి పెత్తనం ఇస్తున్నారని మెజారిటీ ఇస్తున్నారే తప్ప మీకు మంచి జరిగిందా అంటూ ప్రశ్నించారు వైసీపీ పార్టీని ఇక్కడ ఉన్నటువంటి వైసీపీ నాయకున్ని నమ్ముకుంటే ఏ గతి పడుతుందో దానికి ఉదాహరణగా ఎంపీటీసీ చిన్న గంగయ్య ను చూడండి ఎంపీటీసీకే న్యాయం జరగనప్పుడు మీ అందరికీ జరుగుతుందా అని ప్రశ్నించారు గ్రామంలో ఏవైతే సమస్యలు ఉన్నాయో రోడ్లు డ్రైనేజీ 25 ఏళ్ల క్రితం ఇచ్చినటువంటి ఇళ్లను పరిశీలించామని అవన్నీ కూడా వర్షాకాలంలో కారుతున్నాయని త్వరలోనే ప్రతి ఒక్కరికి ఇల్లును అందిస్తామని ఇంటి స్థలం కూడా ప్రతి ఒక్కరికి అందించేందుకు పాటుపడతామన్నారు ఒక్కొక్కరికి రెండున్నర ఎకరా భూమిని ఏదైతే నల్లాయపల్లె లో ఉందో అసైన్మెంట్ కమిటీ ద్వారా ప్రతి ఒక్కరికి భూమిని అందజేస్తామని తెలిపారు చదువుకున్న వారికి ఉద్యోగాలు అందిస్తామని డిసిసి బ్యాంకు ద్వారా లోన్లు అందిస్తామని పాడి పరిశ్రమకు బర్రెలు గొర్రెలు కిరాణా షాపులు పెట్టుకునేందుకు లోన్ అందించి మీ చేత వ్యాపారం పెట్టించి మీ కుటుంబాలను బాగుపడేందుకు అహర్నిశలు తోడ్పడుతానని ఆయన పేర్కొన్నారు కొందరు రకరకాల గా మాట్లాడుకుంటున్నారని టిడిపి గురించి టిడిపి పార్టీ నాయకుల గురించి ఎన్నికల ముందు ఏదో డబ్బులు ఇచ్చి వెళ్లిపోతారని తర్వాత కనబడరని సమస్యలు తీర్చరని రకరకాలుగా మాట్లాడే వారికి ఒకటే రాజకీయాలు చేస్తాం రాజకీయాన్ని విడిచే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు అట్లూరు మండలంలో టిడిపి పార్టీలో రకరకాల గ్రూపు తగాదాలు ఉన్నాయని పార్టీ నాయకులు మధ్య సమన్వయం లోపం ఉందని పార్టీ కార్యక్రమాల్లో కలవరని ఏవో పత్రికలలో రకరకాలుగా రాస్తున్నారని వారందరికీ చెప్పేది ఒకటే టిడిపి పార్టీ అట్లూరు మండలంలో బలపడుతోందని టిడిపిలో ఉన్నటువంటి నాయకులందరూ సమిష్టిగా కలిసికట్టుగా ఉన్నామని తెలిసి చెప్పారు ఏదో రాసినంత మాత్రాన నిజాన్ని అబద్ధం చేయలేరన్నారు రాజకీయం చేస్తాం ప్రజల పక్షాన నిలబడతాం సాయం కోరిన వారికి ఎల్లవేళలా అండగా నిలబడతానన్నారు టిడిపి పార్టీని అట్లూరు మండలంలో మెజారిటీ రావాలంటే ఎస్ వెంకటాపురంలో ఉన్నటువంటి 15 గ్రామాలు చాలా కీలకమని అభివృద్ధిని చూసి మీరు ఓటు వేయాలని వచ్చే లోకల్ బాడీ ఎలక్షన్లలో అత్యధిక మెజారిటీ టిడిపి పార్టీకి ఇవ్వాలని రాజశేఖర్ రెడ్డి కి అండగా నిలబడాలని రాజశేఖర్ రెడ్డి వెనుక అండగా నేనుంటానని నా వెనుక యువ నాయకుడు రితీష్ రెడ్డి ఉన్నాడని ఆయన నాయకత్వంలో టిడిపి పార్టీని బలోపేతం చేసేందుకు అహర్నిశలు కష్టపడతానని ఆయన పేర్కొన్నారు పాలకొండు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కుంభగిరిలో టిడిపి జెండా ఎగరేస్తామని రితీష్ రెడ్డికి సూర్యనారాయణ రెడ్డికి హామీ ఇచ్చారు ఎంపీటీసీ చిన్న గంగయ్య మాట్లాడుతూ వైసీపీని నమ్ముకుంటే అన్యాయమే జరుగుతుందని దానికి ఉదాహరణగా నేనేనని అన్ని విషయాల త్వరలోనే బయట పెడతానని కుమ్మగిరి లో ఒక నియంత పాలన సాగుతోందని అన్నీ కూడా త్వరలోనే బయటపెడతానని మీరందరూ టిడిపి పార్టీకి బలోపేతం అయ్యేందుకు ప్రతి ఒక్కరు కష్టపడి కృషి చేయాలని కోరారు మండల అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు భూమి లోన్లు సౌకర్యం ప్రతి ఒక్కరికి అందించేందుకు కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో అట్లూరు మండలం ఎంపీపీ ఇంచార్జ్ రెడ్డయ్య, టిడిపి నాయకులు గురు ప్రసాద్ రెడ్డి, పాలడైరీ చెంచిరెడ్డి, నారాయణరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి దద్దర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రావయ్యా.. గణపయ్యా..

**మండపాలకు తరలిన గణనాథులు**



**చెన్నూరు మేజర్‌న్యూస్:** ఏ శుభ కార్యమైనా ముందుగా వినాయకుడి పూజతోనే ప్రారభమవుతుంది.అలాంటి ఏకదంతుడి పండుగంటే అందరికీ సంబరమే.బుధవారం వినాయక చవితి సందర్భంగా ప్రారంభమయ్యే గణేష్ నవరాత్రి ఉత్సవాల కోసం గణనాదులు తరలివెళ్లారు. బుధవారం ప్రతిష్టించేందుకు సోమవారం గణపయ్య విగ్రహాలను ట్రాక్టర్లు,మినీ లారీలలో కోలాహలంగా బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ తీసుకెళ్లారు.వినాయక చతుర్థి మండలం వ్యాప్తంగా జరుపుకునేందుకు సర్వం సిద్ధం చేశారు. తొలిపూజలు అందుకునే గణపయ్యను కొలిచేందుకు పల్లె నుంచి పట్టణం వరకు వాడవాడనా మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.తొమ్మిది రోజులపాటు పిల్లలు పెద్దలు ఎంతో నిష్టతో విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వ హించనున్నారు.వినాయక నవరాత్రి ఉత్సవాలకు జరుపుకోవడానికి యువత, నిర్వాహకులు పోటీ పడుతూ ఉత్సవాల కోసం ఖరీదైన మండపాలు,భారీ విగ్రహాలను ప్రతిష్టించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.విఘ్నాలు తొలగించే వాడిగా ఏ పని మొదలు పెట్టినా విఘ్నేశ్వరుడిని ధ్యానించడంతోనే మొదలయ్యే సంప్రదాయం భూలోకంలేనే కాదు.దేవలోకంలోనూ ఉన్నట్లు పండితులు చెబు తారు.వేదాలకు ఆది స్వరూపమైన 'ఓంకార' రూపమే గణపతిగా భావిస్తారు. పంచభూతాలకు సంకేతంగా వినాయకుడు పూజలు అందుకుంటాడు. దక్షిణాయానంలో తొలి పండుగగా వినాయక చవితిని జరుపుకుంటారు.

## చెత్త సేకరణలో పైసా వసూల్




**కలసపాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమాలు చేపట్టి గ్రామాలలో చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉండాలని ఉద్దేశంతో పెద్ద సేకరణకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది. అయితే కలసపాడులో మాత్రం చెత్త సేకరణ చేస్తున్న వ్యక్తులు డబ్బులు వసూలు చేస్తున్నట్లు పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు.. ప్రతి ఇంటికి వెళ్ళినప్పుడు 50 నుండి వంద రూపాయలు డిమాండ్ చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.. డబ్బులు ఇస్తేనే చెత్తను తీసుకువెళ్తామని ధోరణిలో వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.. ఈ విషయాలన్నీ సంబంధిత అధికారులకు తెలియకుండానే జరుగుతున్నాయా అనే ఆరోపణలు బహిరంగంగా వినపడుతున్నాయి.. చెత్త సేకరణ చేసే వ్యక్తులే వసూలు చేస్తున్నారా? లేక అధికారులు చెప్తే చేస్తున్నావా అనే విషయం ప్రశ్నార్థకంగా మారింది.. ఈ విషయాలన్నీ అధికారులకు తెలిసిన పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతు న్నారు. ఈ విషయంపై సంబంధిత జిల్లా ఉన్నత అధికారులు స్పందించి డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తులపై మరియు సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతు న్నారు. ఈ విధంగా అక్రమాలకు పాల్పడడం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. కావున నియోజవర్గ కూటమినేతలు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## అధునాతన వసతులతో.. చెన్నంపల్లె పాఠశాల పునర్నిర్మాణం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**



**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ :** బద్వేలు మండలం చెన్నంపల్లె మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను అధునాతన వసతులతో పునర్నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బద్వేలు మండలం చెన్నంపల్లె ప్రాథమిక పాఠశాల పునర్నిర్మాణంపై సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా బద్వేలు మండలం చెన్నంపల్లె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గదులను కోల్పోవడం జరిగిందని అందుకు సంబంధించి.. పరిహారంగా నేషనల్ హైవే వారు అందించిన మొత్తంతో పాటు... పాఠశాలకు సంబందించిన 50 ఎకరాల్లో తరగతి గదుల భవనంతో టాయిలెట్స్, అధుధునాతనంగా నిర్మించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాల భవన నిర్మాణానికి అయ్యే ఖర్చు.. అంచనా ప్రతిపాదనలు తెలియజేయాలని సమగ్ర శిక్ష అధికారులను ఆదేశించారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా కాంపౌండ్ వాల్ నిర్మించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మోడల్ స్కూలుకు ఉండాల్సిన అన్ని నింబంధనలను తుచా తప్పక పాటిస్తూ అన్ని రకాల నాణ్యతా ప్రమాణాలతో పనులను వేగవంతం చేయాలన్నారు. మూడు నెలలో పాఠశాల భవన నిర్మాణాలు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఓబులమ్మ, ఎస్ఎస్ఏ ఎపిసి ఎ. నిత్యానందరాజులు, ఎస్ఎస్ఏ ఈఈ గురివిరెడ్డి, ఎంపీడీఓ మల్లీశ్వరి, సంబందిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.